ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 25, ఫిబ్రవరి 2023 16 పేజీలు



## అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ

9లో...



## అక్రమ కలప రవాణా నివారణకు పటిష్ట చర్యలు

**నాలుగు రాష్ట్రాల అటవీ శాఖ అధికారుల సమీక్షా సమావేశం**

**వలస గుత్తికోయలు అడవులు నరికివేయకుండా కట్టుదిట్టమైన నిఘా**

**అంతర్‌రాష్ట్రాల అటవీ సరిహద్దుల నిర్వహణకు పటిష్ట చర్యలు**

భద్రాచలం, ప్రభాతవార్త : అక్రమ కలప రవాణా నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు, అంతర్‌రాష్ట్రాల అటవీ సరిహద్దుల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం డివిజనల్ ఫారెస్టు అధికారి కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి లక్ష్మణ్‌రంజిత్ నాయక్ అధ్యక్షతన ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల (నాలుగు రాష్ట్రాల) ఫారెస్టు అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. అటవీ ఉత్పత్తుల సేకరణలో నాణ్యత పాటించుట, అక్రమ పోడు వ్యవసాయంపై నివారణ చర్యలు చేపడుతున్నామని, వలస గుత్తికోయలు అక్రమ మార్గాన అడవులలో

2లో...

## ఈ దేవుడికి.. దిక్కెవరు?


అశ్వారావుపేట/దమ్మపేట : దమ్మపేటలో సాక్షాత్తూ దేవుడి భూములకే దిక్కులేకుండా పోయింది. శ్రీసంతాన వేణుగోపాల స్వామి ఆలయానికి చెందిన రూ.3కోట్లకు పైగా విలువైన ఆస్థి అదృశ్యమైపోయింది. ఏళ్లైపేళ్ళుగా ఈ ప్రతిష్ఠంభన అవిశ్రాంతంగా కొనసాగుతున్నా..,అసలవి ఎవరి వద్ద ఉన్నాయో ? అసలున్నాయో లేదో ? కూడా తేల్చలేని స్థితిలో స్థానిక రెవెన్యూ యంత్రాంగం నీరసించిపోవడం నిజంగా ఆలోచించాల్సిందే. ఇన్నేళ్ళ తరువాత..,మొన్నీమధ్యన ఎంఎల్ఏ మెచ్చా.నాగేశ్వరరావు ఒక వేదికమీదనుంచి ఈ ప్రస్తావన తెచ్చారు. తక్షణం సర్వే చేసి విలువైన దేవుడి సంపదని వెలికితీయాలని కోరడంతో కోల్డ్‌స్టోరేజ్‌లోని సమస్య తాజాగా తెరమీదికొచ్చింది. ఆసక్తికరమైన దీని నేపథ్యం ఇలా ఉన్నది.

**దమ్మపేట ఆలయ భూములు అదృశ్యం**

**రూ.3కోట్లు విలువైన ఆస్థుల వ్యవహారంలో ప్రతిష్ఠంభన**

**హైకోర్టు ఆదేశించినా కదలని రెవెన్యూ**

**తక్షణం సర్వే చేయాలని కోరిన ఎంఎల్ఏ మెచ్చా**





## చోరీ కేసులో నిందితుల అరెస్ట్

**కేజీ బంగారం, 17లక్షల నగదు స్వాధీనం**

**పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్**

ఖమ్మం రూరల్, సీసీఎస్, ఖమ్మం, ఖమ్మం 2వ టౌన్ పోలీసులు డెకాయిటి, రాబరీ, చోరీకి సంబంధించి మొత్తం 16 కేసులలో నిందితులను శుక్రవారం పోలీస్‌లు అదువులోకి తీసుకున్నారు. డెకాయిటి, రాబరీ నిందితుల నుండి 1 కె.జి బంగారం రూ.17,50,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఉదయం సుమారు 08.00 గంటలకు సీసీఎస్, ఖమ్మం 2వ టౌన్ పోలీసులు ఎన్.టి.ఆర్ సర్కిల్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా అతనిని అదుపులోనికి తీసుకొని విచారించినట్లు తెలిపారు. అతని వద్ద నుండి బంగారు ఆబరణాలతో పాటు నగదును రికవరీ చేసుకన్నట్టు తెలిపారు.

9లో..

## నేషనల్ హైవే పనులు వేగవంతం చేయాలి



ఖమ్మం,ప్రభాతవార్త

ఖమ్మం-సూర్యాపేట నేషనల్ హైవే మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ నేషన్ వైవేలోని తల్లంపాడు వంతెన వద్ద పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ పాసల్ రావడంతో విద్యుత్ లైన్ ఎత్తు పెంచాల్సి వస్తుందని, అట్టి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. పనులను వారంలోగా పూర్తి చేసి, ప్రయాణీకులకు రహదారి అందుబాటులో తేవాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ట్రాన్స్‌కో ఎస్ఈ సురేందర్, నేషనల్ హైవే పిడి దుర్గా ప్రసాద్, తహశీల్దార్ సుమ , అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

16లో...



16లో...

## 16 సంవత్సరాల ఉత్కంఠకు తెర

-2007లో పోలవరం నిర్వాసిత ఉద్యమ నాయకులపై పెట్టిన కేసులు కొట్టివేత

-ఉద్యమంలో పోలీసుల దాడిలో గాయపడిన 68 మంది నాయకులు, 11 మంది మహిళలు

-11 మంది నాయకులు, 1 మహిళ మృత్యువాత

-భద్రాచలం అస్తిత్వాన్ని కాపాడుకుందాం

-సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

## అక్రమ కలప రవాణా నివారణకు పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

అదేవిధంగా మరికొందరు అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా అడవులలో గంజాయి సాగుకు సైతం తెగబడుతున్నారని, వారిని కట్టడి చేయడానికి పటిష్ట చర్యలు చేపడుతున్నామని, కొందరు స్మగ్లర్లు అడవి జంతువుల వేట, పులి చర్మం, ఏనుగు దంతాల కోసం అడవిలోకి తుపాకీలు తీసుకువచ్చి వాటిని హతమారుస్తున్నారు. అటువంటి చర్యలకు పాల్పడకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అటవీ అక్రమణపై తగు చర్యలు గురించి, అంతర్‌రాష్ట్రాల సరిహద్దులలో అగ్ని నివారణ చర్యలు, ఇరు రాష్ట్రాల మధ్య అటవీ ఫలసాయం, తనిఖీ కేంద్రాలు, నిర్మాణం చేపట్టుట వంటి వాటిపై ప్రత్యేకంగా చర్చించామని, అదేవిధంగా అటవీ ఫలసాయం అక్రమ రవాణా మార్గాలు గుర్తించి కట్టడి చేయుట, రాష్ట్రాల సరిహద్దు తనిఖీ కేంద్రాలలో నోడల్ అధికారులను నియమించుట, అటవీ జంతువులు, పరిరక్షణ వాటి దాహార్తి తీర్చుటకు తగు చర్యలు రూపొందించుట, పులి, ఇతర మాంసాహార జంతువుల కదలికలపై సంయుక్త పర్యవేక్షణ చేపట్టడంపై ఇరు రాష్ట్రాల అటవీ సిబ్బంది మధ్య సహాయ సహకారాలు పెంపొందించుటకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సమావేశంలో ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం నుండి తేజర్ శేఖర్ ఐఎఫ్ఎస్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, సుకుమ , అశోక్ పాటిల్ ఐఎఫ్ఎస్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ బీజాపూర్, ఒడిస్సా రాష్ట్రం నుండి కే.ప్రతాప్ ఐఎఫ్ఎస్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ మల్కన్‌గిరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వి.సాయిబాబా డిసిఎఫ్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ చింతూరు, బి.బాబు ఎస్ఎఫ్ఎస్ ఫారెస్టు డివిజనల్ అధికారి, భద్రాచలం సిబ్బంది పాల్గొన్నారు.

## పురపాలక సంఘం బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్




**నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

స్థానిక పురపాలక సంఘం 2023-2024 అంచనా బడ్జెట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ గోపి పాల్గొన్నారు. శుక్రవారం ఛైర్మన్ గుంటి రజిని కిషన్ అధ్యక్షతన వార్షిక బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆదాయ వ్యయాలను పరిశీలించి వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ కేటాయించారు. మున్సిపాలిటీకి ఆదాయం పన్నుల రూపంలో 5కోట్ల 7లక్షల ఆరువేలు, అద్దెల ద్వారా రూ.1కోటి 16లక్షలు, సానిటేషన్ రూ.35లక్షల60వేలు, పట్టణ ప్రణాళిక విభాగం నుంచి రూపాయలు కోటి 55లక్షలు, ఇంజనీరింగ్ విభాగం నుంచి రూపాయలు ఒక కోటి 9లక్షలు 50వేలు, నాన్‌ప్లాన్ గ్రాంట్ నుంచి రూ. 3కోట్ల 20లక్షలు, ప్లాన్ గ్రాంట్ నుంచి రూ.60లక్షలు రాబడి ఉందని అంచనా వేశారు. అదేవిధంగా వ్యయాలు, వేతనాలు రూపాయలు 4కోట్ల 50లక్షలు, సానిటేషన్ విభాగం 94.5, కరెంటు చార్జీలు రూ.కోటి ఒక లక్ష, గ్రీన్ బడ్జెట్ రూ.92లక్షల 31వేలు, మిగులు బడ్జెట్ 9లక్షల 90వేలు ఇంజనీరింగ్ విభాగం రూ.89లక్షలు, అడ్మినిస్ట్రేషన్ ఖర్చు రూ.62.90, పట్టణ ప్రణాళిక విభాగం 2లక్షలు, వార్డుల వారిగా ఖర్చు రూ59లక్షలు, నాన్‌ప్లాంట్ గ్రాంట్ రూ.3కోట్ల 20లక్షలు, ప్లాన్ గ్రాంట్ రూ. 60లక్షలు అంచనావేసి ప్రతిపాదనలను ఆమోదించారు. ఈ సమావేశంలో అడీషనల్ కలెక్టర్ తానాజీ వాకాడే. మున్సిపల్ కమీషనర్ వెంకటస్వామి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటరెడ్డి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఈ దేవుడికి దిక్కెవరు ?

(మొదటి పేజీ తరువాయి..)

**ఆలయ భూముల్ని వెలికితీయాలి : రాష్ట్ర హైకోర్టు**

రిట్‌పిటిషన్ నెంబర్: 9403/2021 ద్వారా, దమ్మపేట వేణుగోపాలస్వామి ఆలయం తరపున వ్యాజ్యం దాఖలైంది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంతో పాటుగా, పట్టణంలోని ప్రముఖ వ్యాపార వర్గాలకు చెందిన 10 మంది రైతులను కూడా ఇందులో ప్రతివాదులుగా చేర్చారు. సర్వే నెంబర్లు 47,48,49,51,58 ల్లో ఐదు దశాబ్దాల క్రితం 11.08 ఎకరాల భూమిని ఆలయ అభివృద్ధి నిమిత్తం పొందడం జరిగిందని, ఐతే ప్రతివాదులుగా ఉన్న ఆ 10 కుటుంబాల వారి చెరలో ఈ విలువైన ఆస్తి చిక్కిందని, సమగ్ర సర్వే చేసి చెరవిడిపించాలంటూ 28.05.2020 వ తేదీన దమ్మపేట తహశీల్దార్‌కి లిఖితపూర్వక విజ్ఞప్తి చేసినా కూడా కనీసం స్పందన లేదని, అందువల్ల సమస్య పరిష్కారం దిశగా ఆదేశాలివ్వాలని, ఈ రిట్‌పిటిషన్‌లో గౌరవ న్యాయస్థానానికి విజ్ఞప్తి చేయగా..,12.04.2021న తీర్పు వెలువరించారు. పిటిషనర్ కోరినట్లు ఈతేదీనుంచి (తీర్పు వెలువడిన తేదీనుంచి) నాల్గు వారాల్లోగా సమస్యని పరిష్కరించాలని, అండర్ సెక్షన్ 83ఆఫ్ తెలంగాణా ఛారిటబుల్ అండ్ హిందూ రిలీజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్ ఏక్ట్-1987 ప్రకారం చర్యలు తీసుకుని ఆలయ ఆస్తుల రక్షణకు ఉపక్రమించాలని, గౌరవ న్యాయస్థానం ఆదేశించింది. ఈ తీర్పు వెలువడి దగ్గర దగ్గర రెండేళ్ళు కావస్తున్నా, అతీగతీ లేదు. ఎంఎల్ఎ బహిరంగ విజ్ఞప్తి చేసి వారాలు గడిచినా, దానికీ స్పందన లేదు. పైగా ఈ విషయంలో రెవెన్యూ చేతులెత్తేసి నట్లే కనిపిస్తున్నది. తామేమీ చేయలేమని ఇప్పటికే తేల్చి చెప్పేశారట. అందుకు కారణాలను కూడా చూపిస్తున్నారు. ఏదైతే ఈ 11.08 ఎకరాల భూమి ఉందని వాదిస్తున్నారో, అదంతా ఒకేచోట ఉందని తెలుస్తున్నది. అక్కడో ముక్క ఇక్కడో ముక్క లా చెల్లాచెదురుగా ఉండేదని చెబుతున్నారు. ఇదే సందర్భంలో ఎవరైతే ప్రతివాదులుగా (కబ్జా చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారో), ఉన్న వ్యాపార కుటుంబాల వారిలో కొందరితో ప్రభాతవార్త మాట్లాడితే, వాళ్ళు చెప్పేది మరోలా ఉన్నది. కేవలం తమపై అనుమానిస్తున్నారే తప్ప, ఆ ఆలయ భూములేవీ మా ఆస్తుల్లో కలవలేదని, దశాబ్దాలకాలంగా దీనిపై తాము సివిల్ కోర్టుల్లో కూడా, విజయం సాధించామని, ఇది కేవలం గుడ్డకాల్చిమీద వేయడమేనని వారు తేల్చి చెప్పారు. ఈ పరిస్థితుల్లో రెవెన్యూ జోక్యం చేసుకుని, సమగ్ర సర్వే చేసి, నిజంగా ఆలయ భూములు కబ్జాకి గురయ్యాయా లేదా ? లేకపోతే లేదని కూడా ఎందుకు చెప్పరు ? సమస్యని ఇలా ఇంకెన్ని దశాబ్దాలపాటు కొనసాగిస్తారు. ముగింపు అవసరం లేదా ? ఇప్పుడు ఎంఎల్ఎ మెచ్చా ఎంటరయ్యారు. కనీసం ఆయన కోరికమేరకైనా ఏళ్ళతరబడి నానుతున్న సమస్యకు రెవెన్యూ అధికారులు శుభం కార్డువేస్తారో లేదో చూడాలి.

## ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడకల గదుల నిర్మాణం, 58, 59, 76 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయవలిసిన క్రమబదీకరణ, పోడు భూములు, ఆయిల్ పామ్ సాగుపై జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం, వక్ఫ్, దేవాదాయ భూములు, మొదలగు వివరాలను ప్రొఫార్మా వన్ ప్రకారం సేకరించామని, సదరు భూమి క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశం ప్రాతిపదిక, అనుసరించాల్సిన విధానంపై నివేదికలు తయారు చేయాలని కలెక్టర్లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59 ప్రకారం ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, ఆబాది మొదలగు కారణాల వల్ల హోల్డ్‌లో పెట్టిన దరఖాస్తులు మరోసారి పరిశీలించాలని ప్రొఫార్మ వన్ ప్రకారం సేకరించాలని సమాచారం. సదరు దరఖాస్తులను సరిచూసుకొని నిర్ణయం తీసుకోవాలని సీఎస్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు సీఎస్ అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 25 పని దినాలలో 5186 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించామని జిల్లాలకు చేరే ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల పంపిణీ పూర్తి చేసి వివరాలు ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలన్నారు. పోడు భూముల పంపిణీ సంబంధించి జిల్లా స్థాయి కమిటీ వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లాలో ఆమోదించిన పోడు పట్టా వివరాలను డౌన్‌లోడ్ చేసి ఒకసారి సరి చూసుకోవాలని పట్టాపాస్‌పుస్తకాలు ముద్రణ చేయాలని సీఎస్ సూచించారు. ఆయిల్ పామ్ సాగు క్రింద ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. తెలంగాణకు హరితహారం క్రింద వచ్చే సీజన్‌లో నాటే మొక్కలు స్థానికంగా నర్సరీ నుంచి సిద్ధం చేసుకోవాలని, దీనికి సంబంధించి అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని సీఎస్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సిక్తాపట్నాయక్, డీఎస్‌వో వసంత, డీటీడబ్ల్యూవో ప్రేమకళారెడ్డి, డీఎంహెచ్‌వో సాంబశివరావు, డీఆర్వో వాసుచంద్ర, పరకాల ఆర్డీవో రాములు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ అర్చక సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



**అధ్యక్షులుగా దాములూరి వీరభద్రం శర్మ**

**ప్రధాన కార్యదర్శిగా నరహరి రామకృష్ణమాచార్యులు**

**స్తంభాద్రి, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా దేవాలయ అర్చక సంఘం ఎన్నికలు శుక్రవారం ఖమ్మం నగరంలోని శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం గుట్ట నందు జరిగాయి. ఈ ఎన్నికల్లో దాములూరి వీరభద్రం ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఖమ్మం జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా దాములూరి వీరభద్ర శర్మ, కార్యదర్శిగా నరహరి రామకృష్ణమాచార్యులు, ఉపాధ్యక్షులుగా కాసావజ్జుల రామశర్మ, సహాయ కార్యదర్శిగా తూపురాని మధుసూదనాచార్యులు, కోశాధికారిగా అవధానుల రామకృష్ణ శర్మ ఎన్నికయ్యారు.



**ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా తోటకూర**

ఖమ్మం జిల్లా దేవాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికలు కూడా శుక్రవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో తోటకూరి వెంకటేశ్వర్లు ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఖమ్మం జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా తోటకూర వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా బగాది మురళి, ఉపాధ్యక్షులుగా కృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శిగా రామదాసు, కోశాధికారిగా ప్రవీణ్ ఎన్నికయ్యారు.

## కంటి వెలుగు శిబిరాలను పర్యవేక్షిస్తాం

**జిల్లా కలెక్టర్ కె.శశాంక**

**మహబూబాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**

ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా కంటివెలుగు శిబిరాలను పర్యవేక్షిస్తామని జిల్లా కలెక్టర్ కె.శశాంక నివేదించారు. శుక్రవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో హైదరాబాద్ నుండి రాష్ట ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారితోపాటు మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరి అరవింద్ కుమార్, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో ఎనమిది అంశాలైన కంటివెలుగు, పట్టణ ప్రాంతాల్లో రెండుపడకల గదుల ఇళ్ల నిర్మాణం, 58,59 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయాల్సిన క్రమబద్ధీకరణ, పోడుభూములు, ఆయిల్‌ఫామ్‌సాగు, హరితహారం, ప్రభుత్వ కార్యాలయాల తరలింపుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఒక లక్ష 65వేల 442మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 24,530మందికి రీడింగ్ గ్లాస్‌లు అందజేయగా 10,855మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసులు ఆర్డర్ ఇవ్వగా 2467 వచ్చాయని అందులో 1751జోళ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్, అదనపుకలెక్టర్ డేవిడ్, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, డిఆర్‌డిఏ అధికారి సన్యాసయ్య,ఆయా శాఖల అధికారులు ఛత్రునాయక్, సూర్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజు, అంబరీష, సదానందం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు వ్యక్తి ఆత్మహత్యా యత్నం



**వైరా, ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**
వైరా మున్సిపాలిటీ సోమవరం గ్రామంలో తనకు సంబంధించిన స్థలాన్ని వేరే వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారని ఇండ్ల గోపాలరావు అనే వ్యక్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు పురుగు మందు త్రాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. వైరా మున్సిపాలిటీ సోమవరం గ్రామానికి చెందిన ఇండ్ల గోపాలారవు అనే వ్యక్తి గతంలో మున్సిపాల్ కార్మికుడిగా పనిచేశాడు. గత మున్సిపాల్ ఎన్నికల్లో అధికార పార్టీ తరపున తన భార్య ఇండ్ల సునీత కౌన్సిలర్గా పోటీ చేసిన సమయంలో అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు తనకున్న ఇంటి స్థలాన్ని రూ.4 లక్షలకు తాకట్టు పెట్టుకున్నారని గోపాలరావు భార్య ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లో తమ అప్పు తీర్చుకొని తమ ఇంటి స్థలాన్ని మేమే ఉంచుకుంటామని చెప్పిన వినకుండా అట్టి స్థలాన్ని తమకు తెలియకుండా వేరే వ్యక్తులకు వైరా రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేస్తుండగా అడ్డుకున్నామని ఆమె తెలిపింది, సబ్ రిజ్ట్రిస్ట్రార్‌కు మా స్థలం వివాదంలో ఉందని చెప్పగా అతను వినకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో మనస్థాపం చెందిన గోపాలారవు సబ్ రిజిస్ట్రార్ ముందే పురుగు మందు త్రాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. తమ ఆత్మహత్యకు కారణం సోమవరం గ్రామానికి చెందిన సామినేని శ్రీనివాసరావు, సిహెచ్.మురళీధర్‌రావు అని తెలిపారు. వెంటనే స్థానికులు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

# మోడీ నిధులతోనే ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహం: కొండపల్లి





**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**
ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామంలో శుక్రవారం జరిగిన బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.... దేశంలో ప్రధానంగా 75శాతానికి పైగా ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి ప్రోత్షాహం ఇస్తూ అనేక రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతుల హృదయాలలో ఎప్పటికి చెరిగిపోని స్దానాన్ని ప్రధాని నరేంద్రమోడీ సంపాదించుకున్నారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధజ కార్యక్రమం పేరుతో దేశవ్యాప్తంగా విస్తీర్ణంతో సంబందం లేకుండా చిన్న, సన్నకారు రైతులకు ఏటా 3రకాలుగా మొత్తం రూ. 6వేలు రైతుకు సహకారంగా అందించే పథకం ప్రారంబించి 4సంవత్సరాలు నేటితో పూర్తి అవుతున్న సందర్భంగా ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామంలో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నమో కిసాన్ దివాస్ పేరుతో రైతులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.... నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రధానంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి రైతును ఆర్దికంగా పరిపుష్టం చేయడానికి నిరంతరం పరితపించారని అంతర్జాతీయ మార్కెట్‌లో రసాయన ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిన సందర్భంగా ధరలు పెరగకుండా అందుబాటులో ఉండే ధరలకే యూరియా, డీఏపీ వంటి ఎరువులు రైతులకు అందేలా చూస్తున్నారని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. పంటల వైవిద్యానికి అధిక ప్రాధాన్యాన్ని ఇస్తున్నటువంటి సరేంద్రమోడీ తెలంగాణాలో ఆయిల్‌ఫామ్ సాగుకు పూర్తిస్దాయిలో సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు. కిసాన్ మాన్ ధన్ యోజన పేరుతో మొదటిసారిగా రైతుకు పొదుపు చేయడం ద్వారా వృద్దాప్యంలో పెన్షన్ ఇచ్చేటువంటి పథకాన్ని రూపకల్పన చేసిన ఘనత నరేంద్రమోడిదన్నారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పేరుతో పంటల భీమా తీసుకొస్తే తెలంగాణలో కేసీఆర్ అమలు కానివ్వడం లేదన్నారు. భూసార పరీక్షలు నిర్వహించామని మోడీ ప్రభుత్వ నిధులిసేత్త ఆ నిధులను కేసీఆర్ దారి మళ్ళించారని ఆరోపించారు. ఇన్‌పుట్ సబ్సిడీల పేరుతో కేంద్రం నుంచి రైతులకు వస్తున్నటువంటి నిధులను దారిమల్లించి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. 24గంటల కరెంటు పేరుతో టీఆర్ఎస్ నాయకులు ఊదరగొడుతున్నారు. కానీ ఎక్కడా క్షేత్రస్దాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. విద్యుత్ సిబ్బంది ఆటోమెటిక్ మోటారు స్టార్టర్లను తీసివేయడమెందుకు ఉదాహారణ అన్నారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర నిదులు ఇస్తుంటే టీఆర్ఎస్ సొంత డబ్బా కొట్టుకోవడం తప్ప సాధించింది ఏమి లేదన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రోత్సహించబడుతున్న ఆయిల్ ఫామ్ సాగుకు నరేంద్రమోడీ ప్రభుత్వమే పూర్తిగా నిదులు ఇస్తున్నదన్నారు. తెలంగాణలో నరేంద్రమోడీ రైతు సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు కావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావాలని శ్రీధర్‌రెడ్డి అన్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నటువంటి రైతులు ఎలమందల శివనారాయణ, నర్సింహారావు, వెంకటేశ్వర్లు అనే రైతులకు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి సన్మానం చేశారు. కిసాన్ మోర్చా జిల్లా అద్యక్షుడు చావా కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూతక్కి నర్సింహారావు, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, మండల బీజేపీ అధ్యక్షుడుమొక్కపాటి శ్రీనివాసరావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా, జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, మండలంలోని వివిధ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై విద్యుత్ ఉద్యోగులు



**కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
కామేపల్లి మండలంలో విద్యుత్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులకు రావాల్సిన 2022 పీఆర్సీని సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు ప్రకటించకుండా కాలయాపన చేస్తున్న యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్‌పీఈ జెఎసి పిలుపు మేరకు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు.యాజమాన్యంపై దశల వారీగా ఆందోళనలను చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమంలో కొత్తలింగాల సెక్షన్ కామేపల్లిలో విద్యుత్ ఉద్యోగుల జెఏసి ఉపాధ్యక్షులు ముడిక శ్రీనివాస్, ఎల్.శంకర్,బి. నాగేశ్వరరావు, టి.నరేష్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్లీనరీ సమావేశంలో ప్రవీణ్‌నాయక్




**కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
ఛత్తీష్‌ఘడ్‌లోని రాయపూర్‌లో జరుగుతున్న అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 85వ,ప్లీనరీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో కలిసి కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ శుక్రవారం పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### సిపిఎం సీనియర్ నాయకుడు అప్పారావు మృతి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
మూటాపురం గ్రామంకు చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు చావా అప్పారావు (78) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు చావా అప్పారావుకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చావా అప్పారావు మృతి సమాచారం తెల్సిన వెంటనే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, సిపిఐ రాష్ట్ర నాయకుడు బాగం హేమంతరావు మృతుడు చావా అప్పారావు మృతదేహంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు చావా అప్పారావు మృతదేహం పై ఎర్ర జండా కప్పి పూలు జల్లారు. చావా అప్పారావు సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల నాయకులు ఏటుకూరి రామారావు, తోటకూరి అశోక్, ఇంటూరి అశోక్, బెల్లం లక్ష్మీ, ఏలూరి రంగారావు, మూటాపురం గ్రామస్దులు నున్నా రవికుమార్, గుడిమళ్ళ మధు, చావా అజయ్, చావా కిరణ్, చావా లెనిన్ తదితరులు నివాళులు అర్పించారు.

### ముచ్చర్ల లో కోతులు పట్టివేత



**కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామస్తులు కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ స్పందించారు.గ్రామంలోని కోతులను శుక్రవారంపట్టించి ప్రత్యేక ఆటోలో తీసుకెళ్లి ఇల్లెందు సమీపంలోని అడవిలో వదిలారు.దీంతో గ్రామస్తుల ఇబ్బందులు తొలగిపోయాయి.అనంతరం గ్రామంలో ఇంటి పన్ను వసూళ్లు, పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్, పంచాయతీ సిబ్బంది అనంతరాములు పాల్గొన్నారు.

### ఇంటి పన్నులు చెల్లించండి



**కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
ఇంటి పన్నులు,బకాయిలను గ్రామస్తులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ,పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్ కోరారు.శుక్రవారం గ్రామంలో ఇంటి పన్నులను వసూళ్లు చేశారు.అనంతరం వారు మాట్లాడారు.పంచాయతీ సమగ్ర అభివృద్ధికి,ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలను కల్పించడం కొరకు,నిర్ధేశించినలక్ష్యల సాధనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.తాము చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.అనంతరం పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తీర్ధాల చిదంబరరావు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల డాక్టర్ కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని కన్నాయిగూడెం గ్రామంలో ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని స్థానిక సర్పంచ్ భూక్య బాగ్యలక్ష్మి ప్రారంబించారు. సుమారు 165 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎన్ఓ శ్రీనివాసరావు,ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

అశ్వాపురం,ఫిబ్రవరి24,ప్రభాతవార్త.



మండల పరిధిలోని రామచంద్రా పురం పంచాయతీలో శుక్రవారం మండల ఆయుర్వేద వైద్యాధికారి జి అరుణ నేతృత్వంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు.సర్పంచ్ కాక అశోక్ ఆయుర్వేద సృష్టికర్త ధన్వంతరి చిత్రపటానికి జ్యోతిప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో సుమారు 195రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయుర్వేద జీవనశైలి, ఔషధాల విశిష్టతను తెలియజేసే ఆయుష్ ఆరోగ్య కరదీపికలను రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు భవాని, నాగమణి, ఎంఎన్ఓ ఎం శ్రీనివాస్,ఎస్ఎన్ఓ జి రాధిక,పంచాయతీ కార్యదర్శి తౌఫిక్,ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో శక్తి కార్నర్ సమావేశం

అశ్వాపురం,ఫిబ్రవరి24,ప్రభాతవార్త.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశాలమేరకు శుక్రవారం వెంకటాపురం పంచాయితీలోని పోలింగ్ బూత్‌నెంబర్ 175లో పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య అధ్యక్షతన స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పార్టీ రాష్ట్ర నాయకులు,మహబూబాబాద్ పార్లమెంటరీ కన్వీనర్,ఐకార్ మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి హాజరై కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఫుల్‌టైమర్ కొండి ప్రభాకరరావు,జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సున్నం సారయ్య,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు,పసునూరి సురేష్,వెంకటాపురం,తుమ్మలచెరువు పోలింగ్‌బూత్‌ల అధ్యక్షులు గొగ్గల బాబు,కోండ్రు జంపన్న,ఏనిక సాయికుమార్,సున్నం అంజి,వెంకటాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.



# మండలంలో పర్యటించిన సింగరేణి అధికారులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అధికారులు శుక్రవారం మణుగూరు మండలంలో పర్యటించారు. ఈపర్యటనలో భాగంగా సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన రోడ్లు, డ్రైన్ల పురోగతిపనులను పరిశీలించారు. తొలుత రామానుజవరం అనంతరం సమితిసింగారం పంచాయతీలలో నిర్మించిన 45పనులను పరిశీలించారు. సుమారు రూ.1.86కోట్ల వ్యయంతో పనులు పూర్తిచేయడం జరిగిందని ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, ఫైనాన్స్‌మేనేజర్ అనురాధ, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజ్, పీఆర్ ఏఈ రెహనాల్డ్, సూపర్వైజర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవేంకటేశుని అష్టమ బ్రహ్మోత్సవాలు

-అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవిభూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను శుక్రవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జీఎం దుర్గం రామచందర్-సుమతి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ బ్రహ్మోత్సవాలు ప్రారంభంకాగా భక్తజనం పెద్దఎత్తున తరలివచ్చి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేషగిరిరావు, లక్ష్మీపతిగౌడ్, మండవ పిచ్చేశ్వరరావు, కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని గనిబోయినగుంపు నందు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామంలోని ప్రజల రక్తనమూనాలు సేకరించి మందులు అందజేశారు. ఆ గ్రామంలోని కారం నాగమణికి మలేరియా రావడంతో పరీక్షలు నిర్వహించారు. అనంతరం దోమలమందు పిచికారీ చేసి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది అరుణ్‌బాబు, రాంప్రసాద్, వెంకటలక్ష్మీ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలతో నిరసన ఆందోళన

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24: విద్యుత్ ఉద్యోగులకు పీఆర్‌సీ ప్రకటించాలని డిమాండ్‌చేస్తూ టీఎస్‌టీఈ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం బీటీపీఎస్ నందు ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ నెల 25, 27, 28 తేదీల్లో కూడా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. వచ్చేనెల 1వతేదీ నుంచి మధ్యాహ్నభోజన విరామ సమయంలో ధర్నాలు నిర్వహించనున్నట్లు 8వ తేదీ నుంచి 23వరకు రిలేనిరాహారదీక్షలు ఉంటాయని, 24హైద్రాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. జేఏసీ నాయకులు బి.ప్రసాద్, రవిప్రసాద్, రవితేజ, సత్యనారాయణ, నర్సింహారావు పాల్గొన్నారు.



# మాదిగలందరూ ఐక్యంగా ఉండాలి

- మాదిగ ఐక్యవేధిక పినపాక అధ్యక్షులు రావులపల్లి రామ్మూర్తి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:



మాదిగలందరూ ఐక్యంగా ఉండాలని మాదిగ ఐక్యవేదిక పినపాక నియోజకవర్గ అధ్యక్షులు రావులపల్లి రామ్మూర్తి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఐక్యవేదిక కార్యాలయంలో గంగారపు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్నిరాజకీయ పార్టీలు దళితులను ఓటుబ్యాంకుగానే చూస్తున్నారన్నారు. అన్నిరంగాల్లో దళితులు వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా దళితులు రాజకీయపార్టీల మోసాలను గ్రహించి రాజకీయాలకు అతీతంగా ఐక్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో పాడుతూరి విక్రమ్, పాడుతూరి ప్రసాద్, బోయిళ్ల రాజు, చుక్కా శంకర్, రాములు, రాము, కృష్ణ, చిరంజీవి, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి రైతు సంక్షేమానికి మోడీ పెద్దపీట

## ఆయిల్ ఫామ్ సాగుకు పూర్తి నిధులు కేంద్రానివే : కొండపల్లి

*మధిర, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :* దేశంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి రైతు సంక్షేమానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నమో కిసాన్ దివస్ కార్యక్రమంలో భాగంగా మధిర నియోజకవర్గ పరిధిలోని ఎరుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామంలో జరిగిన రైతుల తో ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులతో సమావేశమైన ఆయన సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 75 శాతానికి పైగా ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం ఇస్తూ అనేక రైతు సంక్షేమ పథకాలు కేంద్రం అమలు చేస్తున్నదన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమం పేరుతో దేశవ్యాప్తంగా విస్తీర్ణంతో సంబంధం లేకుండా చిన్న, సన్నకారు రైతులకు ఏటా 3దఫాలుగా మొత్తం రూ. 6వేలు రైతుకు సహకారంగా అందించే పథకం ప్రారంభించి 4సంవత్సరాలు నేటితో పూర్తి అవుతున్నద న్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రధానంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి రైతును ఆర్థికంగా పరిపుష్టం చేయడానికి నిరంతరం పరితపించారన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రసాయన ఎరువుల ధరలు విపరీతంగా పెరిగినా దేశంలో ధరలు పెరగకుండా ఎరువుల రైతాంగానికి అందుబాటులో ఉండే ధరలకే యూరియా డీఏపీ వంటి ఎరువులు అందేలా చూస్తున్నారని శ్రీధర్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. పంటల వైవిధ్యానికి





అధిక ప్రాధాన్యాన్ని ఇస్తున్నటువంటి నరేంద్ర మోడీ తెలంగాణలో ఆయిల్‌ఫామ్ సాగుకు పూర్తిస్థాయిలో సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు. కిసాన్ మాన్ ధన్ యోజన పేరుతో మొదటిసారిగా రైతుకు పొదుపు చేయడం ద్వారా వృద్ధాప్యంలో పెన్షన్ ఇచ్చేటువంటి పథకాన్ని రూపకల్పన చేసిన ఘనత నరేంద్రమోడీదన్నారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పేరుతో పంటల భీమా తీసుకొస్తే తెలంగాణలో కేసీఆర్ అమలు కానివ్వడం లేదన్నారు. భూసార పరీక్షలు నిర్వహించాలని మోడీ ప్రభుత్వ నిధులిసేస్తే ఆ నిధులను కేసీఆర్ దారి మళ్లించారని ఆరోపించారు. ఇన్‌పుట్ సబ్సిడీల పేరుతో కేంద్రం నుంచి రైతులకు వస్తున్నటువంటి నిధులను దారిమళ్లించి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. 24గంటల కరెంటు పేరుతో టీఆర్‌ఎస్ నాయకులు ఊదరగొడుతున్నారు. కానీ ఎక్కడా క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. విద్యుత్ సిబ్బంది ఆటోమెటిక్ మోటారు స్టార్టర్లను తీసివేయడమెందుకు ఉదాహరణ అన్నారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర నిధులు ఇస్తుంటే టీఆర్‌ఎస్ సొంత డబ్బా కొట్టుకోవడం తప్ప సాధించింది ఏమి లేదన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రోత్సహించబడుతున్న ఆయిల్ ఫామ్ సాగుకు నరేంద్రమోడీ ప్రభుత్వమే పూర్తిగా నిధులు ఇస్తున్నదన్నారు. తెలంగాణలో నరేంద్రమోడీ రైతు సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు కావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావాలని శ్రీధర్‌రెడ్డి అన్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నటువంటి రైతులు ఎలమందల శివనారాయణ, నర్సింహారావు, వెంకటేశ్వర్లు అనే రైతులకు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి సన్మానం చేశారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూతక్కి నర్సింహారావు, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, మండల బీజేపీ అధ్యక్షుడుమొక్కపాటి శ్రీనివాసరావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా, జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, మండలంలోని వివిధ గ్రామ రైతులు పాల్గొన్నారు.




## సాగర్ జలాలతో చెరువులు నింపాలి



*మధిర, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :* మండలంలోని పలు గ్రామాల చెరువులను సాగర్ జలాలతో నింపాలని, సాగర్ ఆయకట్టు చివరి పొలాల వరకు సాగర్ జలాలు అందించాలని తెలంగాణ రైతు సంఘం (ఎఐకెఎస్) తహశీల్దార్ కృష్ణసాగరవు, రాజేష్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు మందా సైదులు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో వేసంగి వరి, మిర్చి, మొక్కజొన్న చెరుకు రైతులు చివరి పొలాల వరకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పంట చేతికందే ఈ సమయంలో నీళ్ళు అందక పంట నష్టం జరుగుతుందని ఆందోళనలో రైతులు ఉన్నారని అధికారులు అర్థం చేసుకొని వెంటనే స్పందించాలని వాలబంధిని ఎత్తివేసి నిరాటకంగా సాగర్ జలాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వంగవీడు, అల్లిపురం గ్రామస్తులు ఆందోళన బాట పట్టారని అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కుక్క మోహన్‌రావు, కార్మిక సంఘం నాయకులు పడకంటి మురళి, వడ్రానపు మధు, మద్దాల ప్రభాకర్, పాల్గొన్నారు.

## ఎమ్‌సీ వార్షిక బడ్జెట్ సమావేశం

*మధిర, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :* మదిర వ్యవసాయ మార్కెట్ కమిటీ వార్షిక బడ్జెట్ 2023-24వ సమావేశం శుక్రవారం నిర్వహించారు. వరంగల్ డివిజన్ జేడీ అబ్బీరరాజు, డీడీ ఈ మల్లేశంలు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... మార్కెట్ కమిటీ పరిధిలోని ఆదాయ వనరులను సమీక్షించిన వారు గత ఆర్థిక రసంవత్సరంలో ఏఎంసీ సాధించిన ఆదాయాన్ని, వయాలను పరిశీలించారు. మధిర ప్రాంతంలో ఉన్న చెక్ పోస్టల ద్వారా ప్రభుత్వ నిబంధన మేరకు పూర్తి స్థాయిలో పర్యవేక్షణను పారదర్శక పరిశీలనను నిబంధన మేరకు పూర్తిస్థాయిలో పర్యవేక్షణను పారదర్శక పరిశీలనను నిర్వహిస్తూ ఆదాయాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. అలాగే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా పంటలు కొనుగోలు విధానాన్ని నిర్వహించాలని, రైతుకు మార్కెట్ నిర్ణయించిన గిట్టుబాటు ధరలను అందేలా కొనుగోలు ప్రక్రియలను చేపట్టాలని సూచించారు. మధిర వ్యవసాయ మార్కెట్ పరిధిలో సీపీఐ పత్తి కొనుగోలను ఈ ఏడాది ఏర్పాటు చేయాలని డిమాండ్‌ను పరిగణలోకి తీసుకొని చర్యలు చేపడతామని తెలిపారు. రైతులు వ్యవసాయ మార్కెట్ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా స్థానిక మార్కెట్ కమిటీ యంత్రాంగం కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డీఎంవో ఎం.ఎ. అలీమ్, ఖమ్మం డీఎంవో నాగరాజు, 14వ మార్కెట్ కమిటీ కార్యదర్శి సైదారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ ఒకేసారి చేయాలి



*మధిర, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :* రైతు రుణమాఫీ ఒకేసారి చేయాలని, ధరణిలో దొర్లిన భూ సంబంధిత తప్పులను సరిదిద్దాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఎఐకెఎస్ మధిర మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కృష్ణ సాగరవు రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర రైతు సంఘం ఏఐకెఎస్ మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు మంగలగిరి రామానుజం, శేషగిరిరావు, చావా మురళీకృష్ణలు మాట్లాడుతూ... రైతులకు ఒకేసారి రుణమాఫీ చేయాలని, ధరణిలో దీర్ఘకాలంగా దొర్లిన సంబంధిత తప్పులను సరిచేయాలని, పెండింగ్‌లో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు సకాలంలో రైతులకు అందజేయాలని, 50ఏళ్ళు దాటిన రైతులందరికీ రూ. 5వేలు పెన్షన్ ఇవ్వాలని, మధజర మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సాదా బైనామాను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మధిర మండల కార్యదర్శి ఉట్ల కొండలరావు, మండల కార్యవర్గ సభ్యులు రంగు నాగకృష్ణ, ఎస్‌కె కొండ పాల్గొన్నారు.

## పిల్లలకు మండల స్థాయి క్రీడా పోటీలు



*బోనకల్, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :* ఎఫర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బోనకల్ మండల పరిధిలో ఉన్న అన్ని పాఠశాల పిల్లలకు శుక్రవారం రోజు క్రీడా పోటీలు శుక్రవారం సబ్ ఇన్స్పెక్టర్ తేజావత్ కవిత ప్రారంభించారు. పాఠశాల స్థాయిలోని పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని, క్రీడలు పిల్లల యొక్క మానసిక, శారీరక వికాసానికి ఎంతో దోహదం చేస్తాయని, క్రీడలు ఆడటం వలన మనిషి ఒక సానుకూల దృక్పధాన్ని కలిగి ఉంటారని అన్నారు. క్రీడలు ఆడే వ్యక్తి ఒక లక్ష్యం కోసం పనిచేస్తాడని ఆ విధంగా జీవితంలో తను అనుకున్న స్థాయికి ఎదుగుతారని క్రీడలు ఆడని వ్యక్తి ఎలువంటి లక్ష్యం లేకుండా జీవితంలో స్థిరపడకుండా ఉంటారని, ఈ పోటీలకు మండలంలోని అన్నిస్కూళ్ళ నుండి బాలురు, బాలికల జట్లు వచ్చాయి. బాలురకు కబడ్డీఖ పోటీలను, బాలికలకు ఖో ఖో పోటీలను నిర్వహించారు. సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు చాలా ఉత్కంఠంగా సీనియర్ జట్లకు ఏ మాత్రం తీసుపోని విధంగా జరగటం విశేషం. ఈ పోటీలలో బాలికల ఖో ఖో విభాగంలో మొదటి బహుమతిని బోనకల్ హైస్కూల్‌కు చెందిన బాలికల జట్టు , 2వ బహుమంతిని ముష్టికుంట్ల హైస్కూల్‌కు చెందిన బాలికల జట్టు గెలుపొందారు. కబడ్డీ విభాగంలో మొదటి బహుమతిని ముష్టికుంట్ల హైస్కూల్‌కు చెందిన బాలురు జట్టు గెలుపొందింది. రెవిన్యూ అధికారి సంగు శ్వేత వమాట్లాడుతూ ఎఫర్ట్ ఆర్గనైజేషన్ బోనకల్ మండలంలో చేపడుతున్న బాలల హక్కుల కోసం పాటుపడుతున్న విధానాన్ని కొనియాడారు. : ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయకుమార్ మాట్లాడుతూ.... తమ సంస్థ చైల్డ్ రైట్స్ అండ్ యూ అనే సంస్థ సహకారంతో బోనకల్ మండలంలో బాలల హక్కుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుం దని, వాటిలో ముఖ్యంగా బాల్యవివాహాలు నిరోధించడం, బాల కార్మికులు, బడి బయట పిల్లలను గుర్తించి తిరిగి స్కూళ్లలో చేర్పించడం మొదలగు కార్యక్రమాలతో పాటుగా ప్రతి గ్రామంలో కమ్యూనిటీ బెస్ట్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి వారికి బాలల హక్కులపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముష్టికుంట్ల, బోనకల్, జానకిపురం, గోవిందపురం, కలకోట గ్రామాలలో కై సంస్థ ఆధ్వర్యంలో యాక్టీవీటీ లెర్నింగ్ సెంటర్‌ను స్థాపించి సాయంత్రం పూట పిల్లల కొరకు వివిధ రకాలైన నైపుణ్యాలకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ పీఈటీ సైదేశ్వరరావు, మాట్లాడుతూ. గెలుపొం దిన పిల్లలకు చాలా మంచి బహుమతులను అందించడం వల్ల పిల్లలలో గెలుపొందాలనే ఆసక్తిని మెల్కొల్పిన వారమౌతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీ టీచర్లు, శ్రీనివాస్, డి రవికుమార్, ఎం మాధవరావు, కె విష్ణువర్ధన్, ఎస్ శ్రీనివాస్, నాగభూషణం, రవి, సంధ్య, నిర్మల, రేఖాదేవి, సత్యానందం, నారాయణ రావు, ఎఫర్ట్ సంస్థ కో ఆర్డినేటర్ సురేష్, కరుణ, అరుణ, రాణి, నరసమ్మ, గురవమ్మ, స్వాతి, బుజ్జి, పద్మకళ, మౌనిక, లాల్‌బీ, శ్రీనివాస్, రవి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎంపీ వద్దిరాజు

*ముదిగొండ, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :* ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్‌ఎస్ కార్యకర్తలను శుక్రవారం ఎంపీ రవిచంద్ర పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఏడుగురిని రవిచంద్ర, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో పరామర్శించారు. ఖానాపురం గ్రామానికి చెందిన ప్రభాకర్, జ్యోతి, కమలమ్మ, కవిత, నర్సమ్మ, వజ్రమ్మ, చంద్రకళలు ఖమ్మంలో గత నెల 18వ తేదీన బీఆర్‌ఎస్ బహిరంగ సభకు హాజరై తిరిగి వస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం గాయపడిన వారి ఇండ్లకు వెళ్ళి పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల కోసం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు వెంట మాలోజు ఉషా, అమరయ్య, నానబాల కిరణ్, కొమ్మూరి రమేష్, దారా రాము, గడ్డం వెంకట్, వాచాపలిక్ల లక్ష్మారెడ్డి, బక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఖదీర్‌ఖాన్ మృతి కేసులో బాధ్యులపై హత్యకేసు నమోదు చేయాలి

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:*



మెదక్‌జిల్లాలో లాకప్ డెత్‌కు గురైన ఖదీర్‌ఖాన్ మృతికి కారకులైన పోలీసులపై హత్యకేసు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ శ్రేణులు, ముస్లింలతో కలిసి రైల్వే మసీద్ ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. కూలీచేసుకొని బతికే ఖదీర్‌ఖాన్‌కు ఎలాంటి ఆధారాలు లేకపోయినా చైన్ స్నాచింగ్ చేశాడని అక్రమంగా అరెస్టు చేసి కొట్టారన్నారు. నాలుగు రోజుల వరకు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వలేదని, తీవ్రంగా గాయపడి ఆరోగ్యం క్షీనిస్తే గుట్టుచప్పుడు కాకుండా ట్రీట్‌మెంట్ చేయించి రిపోర్టులు తగలబెట్టారని ఆరోపించారు. గతంలో అడ్డగుడూర్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఇలాగే మరియమ్మను చంపేశారన్నారు. పోలీసు దెబ్బలకు మృతి చెందిన ఖీదర్‌ఖాన్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని, డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇవ్వాలన్నారు. షేక్ సలీం, ఫారూక్; ఎండీ అఫ్రోజ్, సజీద్, సమీర్, పాల్గొన్నారు.

## ఇంటినంబర్లు, విద్యుత్ మీటర్లు ఇవ్వాలని వినతి

*పాల్వంచ, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణనగర్ వాసులు సమారు 270 కుటుంబాలు 2011 సంవత్సరం నుంచి ప్రభుత్వ స్థలంలో పక్కా గృహాలు నిర్మించుకొని ఉంటున్నామని, తమకు ఇంటి నంబర్లు ఇవ్వకపోవడంతో విద్యుత్ మీటర్లు కూడా రావడం లేదని, వెంటనే తమకు న్యాయం చేయాలని తెలంగాణనగర్ వాసులు కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందించారు. కోర్టు ఆదేశాలు కూడా జారీ చేసిందని, అయినా తమకు ఇటినంబర్లు ఇవ్వకుండా జాపనయం చేస్తున్నారని, అదే విధంగా 73 విదునయత్ స్తంభాలు, రెండు ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు అన్నింటిని కలిపి రూ.5 లక్షలు విద్యుత్ సంస్థకు కట్టాలినసందిగా మాకు ఎస్టిమేట్ కాపీ ద్వారా తెలిపారని, అందరం నిరుపేదలమేనని, ఇంత డబ్బులు కట్టలేమని, తమకు న్యాయం చేయాలని, మున్సిపాలిటీ తరపున నిధులు మంజూరు చేయించాలని వారు కోరారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఏర్పాట్లు పూర్తి

*పాల్వంచ, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:*



కిన్నెరసాని క్రీడా పాఠశాలలో 5వ తరగతిలో ఇంగ్లీస్ మీడియంలో జిల్లాకు చెందిన గిరిజన బాలబాలికలు ఎంపికలు నిర్వహించనున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖ డీడీ రమాదేవి తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే గిరిజన బాలబాలికలు 5వ తరగతి ప్రవేశాల కోసం స్టడీ సర్టిఫికెట్, ఎంపికలకు క్రీడా దుస్తులతో హాజరుకాగలరని స్పోర్ట్స్ ఆఫీసర్ వీరునాయక్ తెలిపారు.

# సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*సుజాతనగర్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:*



సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సుజాతనగర్ మండల కేంద్రంలో చిరకాల వాంఛ అయిన సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా కలిగించిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకత్వంలో వేపలగడ్డ నుంచి సుజాతనగర్ శివాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులగూడెం నుంచి సుజాతనగర్ పెట్రోల్ బంక్ వరకు సుమారు రూ.38 లక్షలతో నిర్మించిన సెంట్రల్ లైటింగ్ కోసం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌జావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా విజయలక్ష్మీ, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ భూకానయ రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు భాగం మోహన్‌రావు, శివాలయం గుడి కమిటీ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీలు బత్తుల మానస, మూడ్ గణేష్, పెద్దమళ్ల శోభారాణి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై సాయికిషోర్‌రెడ్డిని కలిసిన ఎంపీటీసీల బృందం

*ములకలపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*



ములకలపల్లి పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యలు చేపట్టిన సాయి కిషోర్‌రెడ్డిని మండలంలోని ఎంపీటీసీలు శుక్రవారం వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి తమ అభిమానం చాటుకున్నారు. ఎస్సైను కలిసిన వారిలో వైస్ ఎంపీపీ కొదుమూరి పుల్లారావు, ములకలపల్లి, మూకమామిడి, జగన్నాధపురం, పాతగంగారం, చాపరాలపల్లి, తిమ్మంపేట ఎంపీటీసీలు మెహరా మణి, తాటి తులసి, సున్నం సునీత, మడకం విజయ, కొర్రి భద్రం, నూపా సరోజిని, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు జబ్బార్ ఉన్నారు.

## జేవీఆర్‌వోసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



*కొత్తగూడెం, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా జేవీఆర్‌వోసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరలో పూర్తి అయ్యేలా చూడాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఏరియాజీఎం జక్కం రమేష్‌ను కోరారు. జేవీఆర్ వోసీపీ, సీఎస్‌పీలో ఉద్యోగులు బస్సు ఎక్కడానికి ఇబ్బంది అవుతుందని, ఒక బస్ షెల్టర్ నిర్మించాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న క్యాంటీన్‌లో డస్ట్ ఎక్కువగా ఉందని, వేరేప్రాంతానికి మార్చాలని, అయ్యగారిపేటలోని కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు, కాంట్రాక్టర్‌తో మాట్లాడి త్వరగా పూర్తి అయేనయలా చూడాలని అన్నారు. రుద్రంపూర్, గౌతంపూర్, రామవరం కమ్యూనిటీ హాల్‌లో ఏసీ సౌకర్యం త్వరగా ఏర్పాటు చేయాలని, వీకేవోసీ ప్రాజెక్టును త్వరగా ప్రారంభించాలని, జీకేవోసీపీలో ఉన్న సమస్యలపై జీఎంతో చర్చించారు. జీఎం సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పూరినత చేస్తామనిఅన్నారు.

## చేతబడి నెపంతో కొట్టిన ఐదుగురికి జైలుశిక్ష

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:*

చేతబడి చేశారని నెపంతో ఐదుగురికి జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ ఫస్ట్‌క్లాస్‌ఖ మెజిస్ట్రేట్ బత్తుల రామారావు శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... ములకలపల్లి మండలం ముగురాళ్లగొప్ప గ్రామస్తుడు కీసరి శ్రీను 2017 జూలై 6న ఇచ్చిన తన ఫిర్యాదులో తన గ్రామానికి చెందిన గుండె రమేష్ కుమార్తె అశ్వానికి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్, ఖమనమం ఆస్పత్రులకు చూపించి తిరిగి వచ్చారు. 2017 జూలై 5న సత్తుపల్లి ఆస్పత్రికి తీసుకెల్లి చికిత్స చేయించుకొని తిరిగి వస్తుండగా మార్గమధ్యలో అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిందని, అందుకు కారణం కేసరి రామచంద్రం చేతబడి చేయడం వల్లనేనని 2017.7.5 రోజు అర్ధరాత్రి 11.30 గంటలకు వారి ఇంటిమీదకు భువనగిరి గ్రామానికి చెందిన గుండి రమేుష్, వెంకటేష్, రాజేష్, శ్రీను, భద్రయ్య, నాగరాజులు మూకుమ్మడిగా వెళ్లి ఇష్టం వచ్చినట్లు కర్రతో తల పగలగొట్టి, గొడ్డలికర్రతో పన్నులు ఊడగొట్టినారని ములకలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ బి.రామచంద్రన్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి ఎస్సై రవీందర్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణం చేసే సమయంలో గుండి భద్రయ్య చనరిపోయాడు. కోర్టులో ఆరుగు సాక్షుల విచారణ అనంతరం వాదోపవాదల విన్న న్యాయమూర్తి మిగతా ఐదుగురిపై నేరం రుజువు కావడంతో శిక్ష ఖరారు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ రాజారాం, వీరబాబు, హరిగోపాల్, కోర్టు పీసీ భిక్కులాల్ సహకరించారు.

## జాతీయ క్రీడాకారుడు నాగయ్యకు కూనంనేని ప్రశంస

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:*



ఇటీవల హర్యానా రాష్ట్రంలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్ పరుగు పందెంలో రెండు స్వర్ణ పతకాలు, ఒక సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్ సాధించి కొత్తగూడెం పట్టణ ప్రతిష్టను జాతీయ స్థాయిలో చాటిన సీహెచ్‌కే నాగయ్యను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అభినందించారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో నాగయ్యను శాలువ కప్పి సత్కరించారు. జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధజంచడమే కాకుండా అంతర్జాతీయ స్థాయి పోటీలకు నాగయ్య ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, భాగం మహేశ్వర్‌రావు, భాగం మాధవ రావు, జగన్, యాలాద్రి, ప్రసాద్, శ్రీనివాస్, రమేష్‌లు పాల్గొన్నారు.

## మొక్కతో డైరెక్టర్ (పా)కు ఆహ్వానం

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:*

ఆరోగ్య సదస్సుకు హాజరుకావాలని కోరుతూ సింగరేణి డైరెక్టర్ పా బలరాంకు మొక్కను అందించి సాదరంగా ఆహ్వానం పలికారు. సింగరేణి ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన ఆదివారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో జరగనున్న ఆరోగ్య సదస్సుకు విశిష్ట అతిథిగా హాజరు కావాలని కోరుతూ ఆశ్రమం సభ్యులు సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఆయనను కోరారు. మొక్కను అందించి సాదరంగా ఆహ్వానించారు. అందరికీ ఆరోగ్యాన్ని అందించే కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేసునతన్న సభకు తప్పనిసరిగా బలరాం సభ్యులకు హామీ ఇచ్చారు. స్వాగతం పలికిన వారిలో మొక్కల వెంకటయ్య, డాక్టర్ కృష్ణయ్య, సుగుణారావు, శంకర్, రాజేష్‌లు పాల్గొన్నారు.

# ఈసీఐఎల్ కంపెనీ ఆధ్వర్యంలో ఉపకరణాలు పంపిణీ

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**




*కొత్తగూడెం, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:* మానవ సేవే మాధవ సేవ అని వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు ఈసీఐఎల్ కంపెనీ ఉపకరణాలు అందజేయడం చాలా సంతోషమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో ఎలక్ట్రానిక్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సీఎస్ఆర్ నిధులతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాని ఉద్దేశించి మాట్లాడారు. మనిషికి వైకలనయం అడ్డుకాదని, విధి ఆడిన వింటనాటకంలో కొందరు అవయవ లోపాలకు గురయ్యారని అన్నారు. అయినా వైకల్యాన్ని జయించి నేడు సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు పోతున్నారని అన్నారు. దివ్యాంగులకు ప్రోత్సాహానికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, వారిని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... స్వశక్తితో పైకి ఎదగాలని అన్నారు. సహాయ పరికరాలను మంచిగా వినియోగించుకోవాలన్నారు. గ్రీవెన్స్‌డేలో చాలా మంది ఉపకరణాల కోసం ధరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. ఈసీఐఎల్ కంపెనీ రూ.40 లక్షల సీఎస్ఆర్ నిధులతో 741 పరికరాలను అందించడం జరిగిందిన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, డీడబ్ల్యూవో లెనీనా, ఈసీఐఎల్ అడిషనల్ జీఎం మునికృష్ణ, ఆలిం కో సీనియర్ మేనేజర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 28న కొత్తగూడెం క్లబ్‌లో మెగా జాబ్‌మేళా

**- జిల్లా ఉపాధి కల్పన అధికారిణి విజేత**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:*



ఈ నెల 28వ తేదీన స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో మెగాజాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి వేల్పుల విజేత చెప్పారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ... విప్రో, వైఎస్‌కే ఇన్‌ఫ్రాటెక్, ఎల్అండ్‌టీ, మేధా సర్వోడ్రైవ్, 3జీ హెచ్ఆర్ సర్వీసెస్, అజ్ఞాన్ సాఫ్ట్‌వేర్, అపోలో ఫార్మసీ, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ముత్తూట్ గ్రూప్, గూగూల్‌పే, టాటా డ్రైవ్ , హ్యాపీ మొబైల్స్, ఎయిర్‌టెల్, పోర్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్, వరుణ్ మోటార్స్, మెడ్‌ప్లస్, నవత ట్రాన్స్‌పోర్ట్, కియా మోటార్స్, కార్వీ, విజయ్ ఎలక్ట్రికల్స్, తదితర కంపెనీల్లో మొత్తం 3 వేల ఖాళీలను భర్తీ చేయనున్నారని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్పెషలిస్టు వైద్యుల నియామకానికి ఇంటర్వ్యూలు

*కొత్తగూడెం, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:* సింగరేణి సంస్థకు చెందిన ఆస్పత్రుల్లో స్పెషలిస్టు వైద్యుల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. డైరెక్టర్ (పా) బలరాం సమక్షంలో శుక్రవారం హెడ్డాఫీస్‌లో ఇంటర్వ్యూలు జరిగాయి. అనెస్టిసిస్ట్ 2, చెస్ట్ పిసీషియన్ 1, ఈఎన్‌టీ సర్జన్ 2, ఆప్తమాలజిస్టు 3, పీడియాట్రిషియన్ 2, రేడియాలజిస్టు 1, జనరల్ సర్జన్ 2, గైనకాలజిస్టు 4, హెల్త్ ఆఫీసర్ 3, ఆర్తో సర్జన్ 2, పిసీషియన్ 4 మొతనతం 26 పోస్టులకు 43 మంది స్పెషలిస్టు డాక్టర్లు ధరఖాస్తు చేసుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం 17 మంది స్పెసలిస్టు వైద్యులు రిపోర్టు చేశారు. వారి సర్టిపికెట్లను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ బసవయ్య, సీఎంవో బీవీ రావు, డీజీఎంలు దనానపల్ శ్రీనివాస్, వేణుగోపాల్, సీనియర్ పీవోలు పాల్గొన్నారు.



## పాల్వంచ పట్టణ స్థానిక ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి

*పాల్వంచ, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:*




పాల్వంచ పట్టణ స్థానిక ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని హైదరాబాద్ నడిబొడ్డున ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద పాల్వచం పట్టణ గ్రీన్ ఎర్నత సొసైటీ, ఎన్నికల జేఏసీ నాయకులు ధర్నా చేశారు. సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్‌లు వెంటనే స్పందించి పాల్వంచ పట్టణ వార్డుల విభజన చేసి మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బట్టు కృష్ణ, ప్రవీణ్, బాడిశ బిక్షం, వంగ పవన్, సురేష్ నాయక్, నరేష్, దాసరి శివరామకృష్ణ, ఆళ్లగడ్డ కృష్ణబాబులు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*జూలూరుపాడు, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:*



మండలంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో కిసాన్ సమ్మాన్ దివాస్ సందర్భంగా ప్రధానమంత్రి మోడీకి బీజేపీ కిసాన్‌మోర్చా నాయకులు, రైతులు కలిసి పాలాభిషేకం చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి మోడీ కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతీ రైతుకు సంవత్సరానికి మూడు విడతలుగా రూ.6 వేలు వారి ఖాతాల్లో వేస్తున్నారని, సమ్మాన్ నిధి రైతులు ఖాతాల్లో నాలుగు సంవత్సరాలుగా ప్రధానమంత్రి వేస్తున్నారన్నారు. రైతులకు భారీగా ఎరువులపై సబినసడీ ఇస్తున్నారని అన్నారు. మాదినేని సతీష్, సిరిపురపు ప్రసాద్, పుల్లారావు, పాల్గొన్నారు.

# దొంగనోట్లు వ్యాపారం చేస్తున్న ముఠా గుట్టురట్టు

**- అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రెహమాన్**




*కొత్తగూడెం, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:* చాలా రోజులుగా దొంగనోట్లు వ్యాపారం చేస్తున్న ముఠాను ఎట్టకేలకు వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ మహ్మద్ రెహమాన్ విలేఖరులకు వెల్లడించారు. గురువారం సాయంత్రం 4 గంటల సమయంలోకొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సై లచ్చయ్య సిబ్బంది వెంకటేశ్వర్లు, ఘని, సురేష్, వీరన్న, కామేష్‌లతో కలిసి బస్టాండ్ ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఒక కారు టీఎస్ 09 ఎఫ్‌క్యూ 5695 లోపల నుంచి నలుగురు వ్యక్తులు దిగుతున్నారు. వారందరూ గాబరా పడుతూ పారిపోతుండగా వారిని పట్టుకొని విచారించగా వారి పేర్లు బానోత్ భోజ్యా నాయక్ (కొమ్ముగూడెం), తనమళ్ల రాజశేఖర్ (వేంసూర్ మండలం, ఖమ్మం), బీరేవెల్లి రాంబాబు (ఏపీ), జలమని భాస్కర్ (కొత్తగూడెం బాబూక్యాంప్)లు ఉన్నారు. వారిని విచారించగా గత కొన్ని రోజులుగా ముఠాగా ఏర్పడి జనసంచారం ఉన్న ప్రాంతాలైన సంతలు, కూరగాయల మారెనకట్‌లలో ఒక పథకం ప్రకారం దొంగనోట్ల వ్యాపారం చేయాలని నిర్ణయం తీసుకొని గతంలో చాలా సార్లు ఈ విధంగా చేసి డబ్బులు సంపాదించారు. ఈ విధంగా కొత్తగూడెం కూరగాయల మార్కెట్ ఏరియాలో నకిలీ నోట్లతో అక్కడ ఉన్న ప్రజలను మోసగించి కుట్ర పూరితంగా నకిలీ నోట్లతో చూపించి ఒరిజినల్ నోట్లు సంపాదించాలని నిర్ణయించుకొని బయద్దేరి ఇక్కడకు వచ్చి టీ తాగేందుకు కారుదిగి తమకు పట్టుబడినట్లు చెపానవరు. కారు ఓనర్ ప్రసాద్ పారిపోయాడు. నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3 లక్షల ఒరిజినల్ నోట్లు, నకిలీ నోట్లకు చెందిన బ్లాక్ బండిల్స్ ఐదు కట్టలు, నకిలీ నోట్లకు ఉపయోగించే యాసిడ్ బాటిల్స్ రెండు ఉన్నాయని, అదే విధంగా చిల్డ్రన్ ఆఫ్ ఇండియా అను పేరుతో ఉన్న రూ.500 నోట్ల నకిలీ కట్టలు 33 ఉన్నాయని చెప్పారు. వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ వారిని అదుపులోకి తీసుకొని వాటిని సీజ్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరుపర్చినట్లు చెప్పారు.

## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో న్యూట్రిషన్ ఫుడ్ కిట్లు పంపిణీ

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:* డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నాలుగోనెలలో టీబీ పేషెంట్లకు 240 మందికి న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. శ్రీనగర్‌కాలనీలోని జనహితలో టీబీ పేషెంట్లకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజర్ చంద్రగిరి అంజి, గుగులోత్ ప్రభాకర్, జగడం కిరణ్, హర్షద్, నాగరాజు, గడల నరసింహారావు, జీవీఆర్ ప్రసాద్, లావుడ్యానరేష్‌లు పాల్గొన్నారు.






# సిపిఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బూత్ కమిటీల సమావేశాలు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో బూత్ కమిటీల నిర్వహణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ అన్నారు. క్షేత్రస్థాయిలో సిపిఐని బలోపేతం చేయడానికి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు బూత్ కమిటీ నిర్వహణ కార్యక్రమం జురుగుతుందని అన్నారు. బూత్ కమిటీల ద్వారా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ రాబోయే ఎన్నికల పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు బల్లా సాయికుమార్; బత్తుల నర్సింహులు, పందా సత్యానంద్, కొలిపాక శివ, రాయల రాములు, నాగరాజు, ఖాదర్, ఖంభం మధు, శ్రీరాములు, ఉషారాణి, రామకృష్ణ, నాగమ్మ, ప్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

## డా.తెల్లం వెంకట్రావును పరామర్శించిన గిరిజన నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావును దుమ్ముగూడెం మండలానికి చెందిన మాజీ సర్పంచ్ కణితి సమ్మయ్య దొర, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడి చంటిబాబు శుక్రవారం భద్రాచలంలో పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న వెంకటరావును వారు పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని భద్రాచలం ఏజెన్సీలో ప్రజలకు సేవలందించాల్సిందిగా వారు ఆకాంక్షించారు. త్వరగా ఆరోగ్యంతో కోలుకొని నూరేండ్లు ఆరోగ్యంతో ఉండాలని, గిరిజన ఇలవేల్పు దేవతలు అయిన సమ్మక్క సారలమ్మ తల్లులను ప్రార్ధించినట్లు వారు తెలిపారు.

## 200ల మంది విద్యార్థులు దుస్తులు పంపిణీ చేసిన రెడ్‌క్రాస్

భద్రాచలం, ప్రభాతవార్త :




ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వెనుకబడిన కొండారెడ్డి గ్రామాలలో 200ల మంది పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం యూనిఫాంలను పంపిణీని చేశారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అద్యక్షురాలు తమిళిసైసౌందరరాజన్ ఆదేవాల మేరకు స్మైల్ ఫౌండేషన్ సహకారంతో పూసుకుంటా, పాతరెడ్డిగూడెం, సుద్దగోతులగూడెం, నిడివిరెడ్డిగడెం, బండారుగుంపు, తిరుమలకుంట గ్రామాలలో నిర్వహించినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కో.ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌లు మహేశ్వర్‌రెడ్డి, ఉమ్మల దుర్గ, కే.రవి, కే.బాబు, బీ.పవన్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ఈ సంవత్సరం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న దృష్ట్యా భద్రాచలంలో శుక్రవారం స్థానిక అగ్నిమాపక అధికారి జీ.శ్రీనివాస్, సిబ్బంది భద్రాచలంలోని హోటల్స్, రెస్టారెంట్, లాడ్జీ, యాజమాన్యలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిప్రమాదాలు నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలు, బహుళ అంతస్థులలో ఉండాల్సిన అగ్నిమాపక పరికరాలు వాటిని ఉపయోగించు విధానం గురించి వివరించారు.



## క్షయ వ్యాధి నిర్మూళనకు శాస్త్రీయ రంగోళీ పోటీలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :




భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శాస్త్రీయ రంగోళీ పోటీలను ప్రిన్సిపల్ భద్రయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నేషనల్ సర్వీసెస్ స్కీం యూనిట్స్ 1,2 ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగింది. సోమయ్య క్షయ నివారణ సమన్వయకర్త క్షయ వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, నివారణ చర్యలు గురించి వివరించి క్షయ వ్యాధి నిర్మూలనకై విద్యార్థుల చేత క్షయ వ్యాధి నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో.ఆర్డినేటర్స్ వీరన్న, శ్యాంకుమార్, వెంకట్ ఎస్‌టీఎస్, పద్మ, టీబీ హెల్త్ విజిటర్ హాజరయ్యారు.



## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న కొప్పుల నాగేశ్వరరావు అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. అతని పాప 10వ తరగతి ఫైనల్ పరీక్షలకు సిద్ధం అవుతున్న సమయంలో స్కూల్ పీజ్ కట్టడానికి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న బూర్గంపహాడ్ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్‌లు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గత కొన్ని రోజులు క్రితం కూడా కొప్పుల నాగేశ్వరరావుకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు దృష్టికి తీసుకుని వెళ్ళి రూ.2,50వేల ఎల్ఓసీని ఇప్పించడం జరిగిందని అన్నారు.

## ఎస్సైను సన్మానించిన గ్రామీణ వైద్యుల సంఘం

పినపాక, ప్రభాతవార్త :




మండల పరిధిలోని ఏడూళ్ళబయ్యారం పోలీసు స్టేషన్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగూల్ మీరాఖాన్‌ను మండల గ్రామీణ వైద్యుల బృందం బృందం శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల గ్రామీణ వైద్యుల బృందంతో ఎస్సై నాగుల్‌మీరా మాట్లాడుతూ .. గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ వైద్యులు అందించే సేవలు మరువలేనివని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా బాధితులకు సేవలు అందించారని అన్నారు. రోగికి వైద్యం అందించే విషయంలో ఏదైనా సీరియస్‌గా ఉన్నట్లయితే పరిమితిని మించి వైద్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు ఎగ్గాడి శ్రీరామ్, నరసింహారావు, శివశంకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఎం సెంటర్‌ను సెంటర్‌ను ప్రారంభించిన రేగా

పినపాక, ప్రభాతవార్త :



మండల పరిధిలోని జానంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హిటాచి ఏటిఏం సెంటర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విప్ రేగా కాంతారావుకు నిర్వహకులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఏం సెంటర్‌తో ప్రజలకు మెరుగైన సౌకర్యవంతమైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం జానంపేట గ్రామానికి చెందిన పరుగు మందుల వ్యాపారం కన్నెగంటి దుర్గాప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆయనను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ పాఈర్ట మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, సహకార సంఘం డైరెక్టర్ పోనుగోటి కామేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల కుమార్, బోడ ఈశ్వర్, తదితర ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన తరగతి గదులను రూ.67.59 లక్షలతో ప్రారంభం

## రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరం 40వ డివిజన్ మోమినన్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో రూ.67.59 లక్షలతో నిర్మించిన నూతన తరగతి గదులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుకువారం ప్రారంభించారు. ఈ సందర్బంగా పాఠశాల గోడలపై ఏర్పాటు చేసిన పలు చిత్రాలను చూసి మంత్రి పువ్వాడ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయా తరగతి గదులలోని విద్యార్థులను కలిసి ముచ్చటించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో ప్రతి విద్యార్థి ఉన్నత, నాణ్యతా ప్రమాణాలతో విద్యను పొందలనేదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ విపి గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్యన్ విజయ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురాభి, కార్పొరేటర్ అమృతమ్మ, డీఈఓ సోమశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ



ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా పరిషత్ ప్రధాన కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని రాష్ట రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా రాజ్యాంగ నిర్మాణకర్త బీఆర్ అంబేద్కర్ స్పూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు. వెనుక బడిన వర్గాలకు ప్రభుత్వం అనేక గొప్ప గొప్ప స్థాయిలో అనేక అవకాశాలు కల్పిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అంబేద్కర్ స్పూర్తితో ఆయన ఆశయాలను అమలు చేస్తూ నిజమైన అంబేద్కర్ వాదిగా రాష్ట్రంలో పాలన చేస్తున్నారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కేసిఆర్ పాలన నేడు దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. జడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, కలెక్టర్ గౌతమ్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే రాములు నాయక్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జడ్పీటీసీలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.




# నూతనంగా ఎర్పాటు చేసిన వెయిట్ లిఫ్టింగ్ సెట్స్ మెన్

## రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :



వెయిట్ లిఫ్టింగ్ లో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు గాను శిక్షణ కోసం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు నూతనంగా ఎర్పాటు చేసిన వెయిట్ లిఫ్టింగ్ సెట్స్ మెన్, ఉమెన్ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుకువారం ప్రారంభించారు.

# రోడ్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:



మండలంలోని కూనవరం పంచాయతీ నందు శుక్రవారం రూ.25 లక్షల వ్యయంతో నిర్మించే సీసీరోడ్ల అభివృద్ధి పనులకు మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు శంఖుస్థాపనలు నిర్వహించారు. కూనవరం, ఎన్టీఆర్ నగర్ గ్రామాల్లో సీసీరోడ్లను నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్ ఏనిక ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు గుడిపూడి కోటేశ్వరరావు, వెంకట్‌రెడ్డి, రాజేశ్వరి, అడపా అప్పారావు, మడి వీరన్న, రామారావు, వెంకట్రావు, నాగేశ్వరరావు, రవి, కృష్ణ, కిరణ్, రమాకాంత్, వెంకన్న, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుల అరెస్ట్

## కేజీ బంగారం.. 17లక్షల నగదు స్వాధీనం

### పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ వెల్లడి

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

ఖమ్మం రూరల్, సీసీఎస్, ఖమ్మం, ఖమ్మం 2వ టౌన్ పోలీసులు డెకాయిటి, రాబరీ, చోరి కేసులు మొత్తం 16 కేసులలో నిందీతులను శుక్రవారం పోలీస్ లు అదువులోకి తీసుకున్నారు. డెకాయిటి, రాబరీ నిందుతుల నుండి 1 కె.జి బంగారం రూ.17,50,000 నగదు స్వాదీనం చేసుకున్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఉదయం సుమారు 08.00 గంటలకు సీసీఎస్, ఖమ్మం 2వ టౌన్ పోలీసులు ఎన్.టి.ఆర్ సర్కిల్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా అతనిని అదుపులోనికి తీసుకొని విచారించినట్లు తెలిపారు. అతని వద్ద నుండి బంగారు ఆబరణాలతో పాటు నగదును రికవరీ చేసుకన్నట్టు తెలిపారు. నిందితుడు ఖమ్మం అర్బన్ మండలం పాండురంగాపురం నివాసి అయిన సంపటి ఉమా ప్రసాద్ జల్సాలకు, బెట్టింగ్‌లకు అలవాటు పడి ఎలాగైనా డబ్బు సంపాదించి వాటితో మౌంట్ శిఖరం ఎక్కాలనే ఉద్దేశంతో నేర ప్రవృత్తి ఎంచుకొని గత రెండేళ్ళలో ఖమ్మం ఖానాపురం హావేలి 6 ఖమ్మం 2వ టౌన్ పరిది 02 మొత్తం 8 ఇళ్ళలో చోరీ చేసినట్లు తెలిపారు. దోచుకున్న చోరీసొత్తును విక్రయించగా వచ్చిన సొమ్ముతో విలాసవంతమైన జీవితాన్ని గడిపేవాడని అన్నారు. ఈ నెల 23న సాయంత్రం 05.00 గంటలకు ఖమ్మం రూరల్, రఘునాధపాలెం, పోలీసులు పొన్నెకల్ క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏడుగురు వ్యక్తులు అనుమానా స్పదంగా కనిపించగా వారినీ అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు.

– నిందితుల వివరములు : పగడల విజయ్ కుమర్ తండ్రి వెంకటెశ్వరరావు, సడెం లక్ష్మినారాయణ తండ్రి రామారావు, ఎస్‌కె సైదులు తండ్రి మస్తాన్ వలి, ఎస్‌డి షాబాజ్ సిద్దిఖీ తండ్రి ఖలీల్ అహమ్మద్, పాకలపాటి ధర్మా తేజ తండ్రి గిరిరావు, ఎస్‌కె ఫర్వేజ్ తండ్రి పాషా, పసుపులేటి సాయి తండ్రి శ్రీనులను నివాసులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విరు జల్సాలకు అలవాటు పడి ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో నేర ప్రవృతి ఎంచుకొని ఖమ్మం చుట్టు పక్కల ఔట్ స్కర్ట్స్ వద్ద కార్ లు బైక్‌లపై వెళ్ళే వారిని బెదిరించి దోపిడి చేసేవారు అని 8 చోట్ల దోపిడిలు చేసినట్లు పేర్కొన్నారు. నింధితులు దోచుకున్న చోరిసొత్తును విక్రయించగా వచ్చిన సొమ్ముతో విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారు అని తెలిపినారు. పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ ఆదేశాల మేరకు నిందితులను పట్టుకొని చోరి సొత్తు స్వాధీనం చేసుకున్న ఎసిపి సిసిఎస్ టి. రవి, ఎసిపి ఖమ్మం టౌన్ గణేశ్, ఎసిపి ఖమ్మం రూరల్ బస్వారెడ్డి, సీసీఎస్ సీఐ ఎన్. మలయ్య స్వామి, పి. నవీన్, ఖమ్మం రూరల్ సిఐ శ్రీనివాస రావు, ఖమ్మం 2వ టౌన్ సిఐ శ్రీధర్, ఖారాపురం హవేలి సిఐ రామకృష్ణ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందిన పోలీస్ కమిషనర్ అభినందించారు.



# అటు కుక్కలు... ఇటు కోతులు..

## ఎటువైపు దాడిచేస్తాయోనని భయాందోళనలో ప్రజలు
## నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను వేడుకుంటున్న ప్రజలు





**మహబూబాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రోజు రోజుకు కుక్కలు, కోతుల బెడద ఎక్కువవుతుంది. ఎటువైపు నుండి దాడిచేస్తాయో అని ప్రజలు బిక్కుబిక్కుమంటు జీవనం సాగిస్తున్నారు. మానుకోట ప్రధాన రహదారులపై కుక్కలు ప్రయాణికులకు అడ్డంగా ఊంటు వాహనదారులు అనునిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతినిత్యం రహదారులపై చిరువ్యాపారులు, ప్రయాణికులు వచ్చిపోయే రోడ్డు మార్గంలో రోడ్లపై కుక్కలు,కోతులు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవలే రాష్ట్ర రాజదానిలో సైతం ఒ బాలుడిని కుక్కలు పిక్కుతిన్న ఘటన అనందరికి తెలిసిందే. ఇదేకాక మొన్నటికిమొన్న జిల్లాలోని కురవిమండలం మోద్గులగూడెం గ్రామంలో నిద్రిస్తున్న ఒ చిన్నారని కాలి బ్రొటనవేలిని కోతి పిక్కు తిన్నది. ఈ సంఘటనలతో రాష్ట్రంలోని ప్రజలు ఒక్కసారిగి ఉలిక్కిపడ్డారు. మున్సిపాలిటి పరిధిలో, మండలంలోని ఆయా గ్రామాలలో ఇదే తంతు రోజు జరుగుతుంది. జిల్లా ఏరియా ఆసుపత్రిలో రోజుకు కోతులు, కుక్కలు బారిన పడిన బాధితులు సుమారుగా 30నుండి 50కేసులు నమోదు అవుతున్నాయని వైద్యాధికారి తెలిపారు. రానున్నది వేసవికావడంతో కుక్కలు మరింత ప్రమాధకరంగా మారనున్నాయి. తిండి,నీళ్ల దోరుకకపోవడంతో చాలా దూకుడుగా ఉంటాయని, వీటికి డిహైడ్రేషన్ వల్ల ఎక్కువమందిని కరిచే అవకాశం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. వీదికుక్కలతోపాటు పెంపుడు కుక్కలతో కూడా ప్రమాధకరమేనని, వేసవిలో వీలైనంతవరకు కుక్కలకు దూరంగా ఉండాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. ఇంతా జరుగుతున్నా అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. నానాటికి పెరిగిపోతున్న భూ ఆక్రమణలతో అటవిప్రాంతం అంతరించిపోతుందని, దీంతో కోతులు జనావాసాలకు వస్తున్నాయని, ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు చొరవచూపి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# బడ్జెట్ అంతా డంబాచారం

## పేరుకే 49 కోట్లు అందులో 35 కోట్లు పాతవే
## అంచనా 9 కోట్లు వచ్చేది. 3 కోట్ల 69లక్షలే

**నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ బడ్జెట్ అంతా నామ మాత్రమే పేరుకు 49 కోట్లు అందులో పాతవే 35 కోట్లని అంచనా తొమ్మిది కోట్లు అయితే మూడు కోట్ల 69 లక్షలు నికరమని నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ బడ్జెట్ అంతా డంబాచారమని అంచనా బడ్జెట్ తొమ్మిది కోట్లు అయితే టీయూఎఫ్ఐడీఎస్ 2019 సంవత్సరంకు చెందిన 35 కోట్లు కలిపి మరికొంత మిగులు బడ్జెట్‌తో మొత్తం 49 కోట్లుగా చిత్రీకరించి బడ్జెట్ లెక్కలు చూపించారని, బడ్జెట్ గత సంవత్సరం 2022-23, 8 కోట్ల రూపాయలు బడ్జెట్ చూపిస్తే అందులో ఖర్చు చేసింది. వాస్తవికమైన బడ్జెట్ మూడున్నర కోట్టేనని జీతాలకే నాలుగున్నర కోట్లు ప్రతి సంవత్సరం చెల్లించాల్సి ఉంటుందని అందులో మిగులు గాని అభివృద్ధి గానీ అనా పైస లేదని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కేవలం 15 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అందులో లెక్కలు కూరగా కేవలం 9.30 కోట్లకు మాత్రమే చూపించారని అన్నారు 9 కోట్లు చూపించారే తప్ప వాస్తవికంగా ఉన్నదేమీ



లేదని అన్నారు. ఈ మధ్యకాలంలో నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి తెచ్చామని చెప్పుకునే 44 జీవో ఎస్‌డీఎఫ్ నిధుల విషయమై మున్సిపాలిటీ చైర్ పర్సన్, కమీషనర్, అదనపు కలెక్టర్లను ఫ్లోర్ లాడర్ వేముల సాంబయ్యగౌడ్ ప్రశ్నించగా కమీషనర్ బదిలీస్తు ఆ నిధులు టీయూ ఎఫ్ఐడీసీ నుండి బదలాయించినవేనని ఈ నిధులు మున్సిపాలిటీకి చెందినవేనని అన్నారు. ఈ సందర్భంగా సాంబయ్యగౌడ్ కమ్యూనిటీ భవనాలు తక్షణమే నిర్మించాలని కమీషనర్‌ని కోరానన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి వరమ్మ తోట గ్రీన్లాండ్ విషయం తీసుకెళ్తూ అన్యాక్రాంతమవుతున్న గ్రీన్లాండ్లకు చుట్టూ కాంపౌండ్ గోడలు నిర్మించాలని, మొదటి పట్టణ ప్రగతిలో సూచించిన ఓపెన్ జిమ్ములు, అదనపు అంగన్వాడి కేంద్రాలు, ఏర్పాటు చేయాలని, కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, ఎలకంటి విజయకుమార్, ముకల వినోద సాంబయ్య, పెండెం లక్ష్మీరామానంద్, అంజలి, అశోక్‌లు పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయునికి దేహశుద్ధి

## పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు
## ఉపాధ్యాయులను తొలగించిన అధికారులు



**మరిపెడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:** తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో నమ్మకంతో పాఠశాలల్లో ఉపాధ్యాయులను తల్లిదండ్రులుగా భావించి పంపిస్తారు. అయితే కొంతమంది కీచక ఉపాధ్యాయులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ముచేస్తూ సభ్యసమాజం సిగ్గుపడేవిధంగా ఉపాధ్యాయుల ప్రవర్తన పాఠశాలల్లో, కళాశాలల్లో జరుగుతున్నాయి. ఇలాంటి సంఘటనే శుక్రవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని సెయింట్ అగస్టీన్ అనే ఒ ప్రైవేట్ పాఠశాలలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. పాఠశాలలో ఎనమిదో తరగతి నుండి పదొవ తరగతి చదువుతున్న కొంతమంది విద్యార్థినులకు వాచ్‌మెన్ మొదలుగకొని బస్ డ్రైవర్, పాఠశాలలో పనిచేస్తున్న కొంతమంది ఉపాధ్యాయులు గత పది రోజుల నుండి వివిధ రకాల వేధింపులకు గురిచేస్తున్నారు. ఈ విషయాన్ని విద్యార్థినులు పలుమార్లు పాఠశాల ప్రిన్సిపల్‌కు విన్నవించుకున్నా ఎలాంటి ఫలితం లేదు. అయితే తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పాఠశాలకు చేరుకున్న విద్యార్థినుల తల్లిదండ్రులు వాచ్‌మెన్ శ్రీనివాస్, బస్ డ్రైవర్ బిచ్చ, పిఈటి రాంబాబు, గణిత ఉపాధ్యాయుడు రవి, హింది ఉపాధ్యాయుడు ఖాదీర్‌లను పాఠశాల నుండి దేహశుద్ధి చేస్తూ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సంఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఝూన్సీ తెలిపారు.

**-పాఠశాల ఘనటపై స్పందించిన విద్యాశాఖ:**

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సెయింట్ అగస్టీన్ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థినులను పాఠశాలలో పనిచేస్తున్న వాచ్‌మెన్‌తోపాటు బస్సుడ్రైవర్, ఉపాధ్యాయులను తల్లిదండ్రులే దేహశుద్ధి చేసిన సంఘటనపై స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు పూర్తి వివరాలను సేకరించి బాధ్యులైన ఐదుగురిని విదుల నుండి తొలగించారు. పూర్తి విచారణ అనంతరం పాఠశాలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నేరాల నియంత్రణపై దృష్టిసారించాలి

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మహబూబాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**



నేరాల నియంత్రణపై దృష్టిసారించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం టౌన్‌పోలీస్‌స్టేషన్‌లో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ కేసులను తగ్గించేందుకు అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని అన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణ గ్రేవ్,నాన్‌గ్రేవ్ కేసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సీసీ టివిల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో సీసీ కెమోరాల ఏర్పాటును మరింత ప్రొత్సహించే విధంగా పోలీస్ అధికారలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మహిళల భద్రతకు మరింత భత్రల కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన స్వతహాగా సేవలు అందించాలని, జిల్లాలో శాంతి భద్రత పరీరక్షణలో రాజీలేకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఏడాదికి ఒకసారి పూర్తి హెల్త్‌చెకప్ చేయించుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మానుకోట ఇంచార్జ్ డిఎస్పీ రమణబాబు, తొర్రూరు డిఎస్పి రఘు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఫణిదర్, డిసిఆర్‌బి సిఐ బాలాజీ, వరప్రసాద్, ఐటిసెల్ ఇన్‌స్పెక్టర్ రవిరాజ్,జిల్లా పరిధిలోని సిఐలు,ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులు చిందించిన రక్తం బిజెపిని గెలిపిస్తుంది

## హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 24:** గౌరవెల్లి భూనిర్వాసితులు చిందించిన రక్తమే బిజెపిని గెలిపిస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలో మండల అధ్యక్షుడు పైడిపెల్లి పృధ్వీరాజ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి కేంద్రం మీటింగ్‌కు ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మండలంలోని కన్నారం ఎంపిటిసి బుచ్చమ్మ, గన్నారం ఉపసర్పంచ్ వివిధ గ్రామాల మహిళలు బిజెపిలో చేరిన వారిని కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ శాసన సభలో ప్రవేశ పెట్టిన సమస్యలపై పరిష్కారం చేయడానికి కెసిఆర్‌కు ధమ్మూ ధైర్యం లేదని అన్నారు. హుస్నాబాద్ నియోజవర్గంలో కాషాయం జెండా ఎగుర వేయాలని పార్టీ శ్రేణులు ఐకమత్యంతో అధికార పార్టీపై పోరాటం చేమాలని అన్నారు. నియోజవర్గం అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని స్థానికి ఎమ్మెల్యే మండలానికి ఇద్దరు అనుచరులను పెట్టుకుని భూకబ్జాలకు పాల్పడుతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి చాడ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, ఊసకోయిల ప్రకాశ్, ఊసకోయిల కిషన్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అంబీర్ కవిత, సదానందం, శ్యాం పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

## వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్
## ముల్కలగూడెంలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

**ఐనవోలు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త**

పేదల ఆరోగ్యమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.శుక్రవారం మండలంలోని ముల్కలగూడెం గ్రామానికి చెందిన నాయిని శ్రీనివాస్‌కు రూ.39వేలు,బండి రాకేష్‌కు రూ.60వేలు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందన్నారు. కార్యక్రమంలో దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలీ,ఎంపీటీసీ మెరుగు రాజేందర్, కొత్తూరి కల్పన మధుకర్,మండల రైతు సంఘం అధ్యక్షులు రాఘవులు, సొసైటీ డైరెక్టర్ భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మణ ్,మాజీ ఎంపీటీసీ రామిండ్ల స్వప ్న, జక్కుల రాజు, శ్రీరామోజు సతీష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు కార్యక్రమం పరిశీలన



టేకులపల్లి,ప్రభాతవార్త: సులానగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జేవిఎల్ శిరీష పరిశీలించారు. కళ్ల అద్దాలను పరిశీలించి లబ్ధిదారులకు శుక్రవారం పంపిణి కార్యక్రమంను ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కళ్లజోళ్లను వచ్చిన వెంటనే లబ్ధిదారులకు సకాలంలో అందజేయాలని ఆదేశించారు. పంచాయతీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శుల సహాయంతో 18 సంవత్సరాలు దాటిన వారందని కంటి వెలుగు కార్యక్రమం జరుగుతున్న శిభిరానికి తరలించి వారందరికి కంటి పరీక్షలు చేయించి కళ్లజోళ్లను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక వైధ్యాధికారి డాక్టర్ కందుల దినేష్, జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సు సత్యవతి, ట్రైనింగ్ సూపర్‌వైజర్లు కె. చిట్టెమ్మ, ఎన్ వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, వీసం శకుంతల , అక్బర్, లలిత, నాగలక్ష్మి, అరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధి పై అవగాహన



టేకులపల్లి, ప్రభాతవార్త: మండలంలోని కస్తూర్భా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిక్షయ్ దివస్ సందర్భంగా టిబి వ్యాధి ఇల్లందు యూనిట్ క్షయ వ్యాధి పర్యవేక్షలెఉలు శంకర్, సర్వన్‌లు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన శుక్రవారం అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి పై అపోహాలు వద్దని, భయాపడాల్సిన పని లేదని ఇదిపూర్తిగా మందులకు తగ్గిపోతుందని ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతరం పర్యవేక్షణలో వ్యాధి పూర్తిగా తగ్గేంతవరకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు మందులు వాడే కాలానికి పోషకాహార నిమిత్తం నెలకు 500 రూపాయలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. 15 రోజులకు మించి దగ్గు జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు గమనించినట్లుయితే వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుని సంప్రదించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధిక అంతానికి ప్రతి ఒక్కరూ తోడ్పాడాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శంకర్, సర్వన్‌తో పాటు స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ సంతు, వైద్యసిబ్బంది పరంగిని, జ్యోతి , సీతమ్మ, పాల్గొన్నారు.

## అంగ రంగా వైభవంగా బోగ్ బండారో



టేకులపల్లి, ప్రభాతవార్త: మండలంలోని చంద్రుతండా పంచాయతీ లక్ష్మాతండాలో బూడియా బాపు హాథీరాం బాలాజీ, హనుమాన్ భోగ్ బండారో, హోమ నైవేద్య కార్యక్రమం సేవా సాధు, సక్రం సాధు ఆద్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. పలువురు గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు వాంకడోతు హతిరాంనాయక్, డాక్టర్ బిందు పల్లవిలతో పాటు పలువుర పాల్గొని స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. గ్రామ చుట్టు ప్రక్కల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ అల్యానాయక్, ఉపసర్పంచ్ రాజునాయక్, కిషన్ నాయక్, విజయబాయి, గుగులోత్ రాజేందర్‌నాయక్, లక్‌పతి, సురేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ వర్కర్ల సమ్మె విరమణ



ఇల్లెందు, ప్రభాతవార్త : 52 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న పీఎంహెచ్ హాస్టల్ ఔట్‌సోర్సింగ్ వర్కర్లు 52 రోజుల తర్వాత శుక్రవారం సమ్మె విరమించారు. ఇల్లెదు ఏటీడబ్ల్యూఓ రూపాదేవి సమ్మె చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు నిమ్మరసం ఇచ్చి సమ్మెను విరమింప చేశారు. 52 రోజులుగా నిరవధిక సమ్మెత్య వేతన సాధన కోసం చేసిన పోరాటంలో విజయం సాధించారని సీఐటీయూ నాయకులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ తెలిపారు. సీఐటీయూ పోరాట ఫలితంగా వేతన సాధన కోసం నిరవధిక సమ్మె చేశారని, ప్రభుత్వం వేతనాలు విడుదల చేసిన ఫలితంగా సమ్మెను విరమించారని తెలిపారు. సమ్మె చేసిన కార్మికులకు సీఐటీయూ జిల్లా కమిటి తరుపున అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మన్యం మోహన్‌రావు, యదలపల్లి అంజమ్మ, శైలజ, విజయ, సుధ, బిజ్జ దీప, సుజాతలు పాల్గొన్నారు.

## మొబైల్ వ్యాన్ ద్వారా ఆరోగ్య వైద్య శిబిరం



ఇల్లెందు, ప్రభాతవార్త : అజాది కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా సింగరేణి ఇల్లెందు ఏరియాలో జీఎం ఎం.షాలేమురాజు ఆదేశంలో 103వ వారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మెడికల్ మొబైల్ వ్యాన్ ద్వారా ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జేకే ఓసీ పరిసర ప్రాంతాలైన ఉసిరికాయలపల్లి, గొల్లగూడెం, 21పిట్, కుమ్మరిబస్తి గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య పరమైన జాగ్రత్తలపై స్టాఫ్ నర్స్ ఉమా అలవగాహన కల్పించారు. అనంతరం వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## టెక్నీషియన్లను జనరల్ మజ్దూర్‌గా చేయడం అమానుషం : సారయ్య



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణిలో ఉత్పత్తి, ఉత్పాదకతలో ప్రధాన భూమిక పోషిస్తున్న సాంకేతిక నిపుణులు టెక్నీషియన్లపై యాజమాన్యం చిన్నచూపు చూస్తుందని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య తెలిపారు. ఇల్లెందులో శుక్రవారం జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడుతూ సింగరేణిలో టెక్నీషియన్లపై యాజమాన్యం చిన్న చూపు తగదన్నారు. ఫిట్లర్లు, ఎలక్ట్రీషియన్లు ఏదైనా అనారోగ్యంతో భూగర్భ గనిలో అన్‌ఫిట్ అయితే ఉపరితలంలో సూటబుల్ జాబ్ ఇవ్వకుండా జనరల్ మజ్దూర్లుగా డిప్రమోట్ చేయడం హేయమైన చర్య అన్నారు. కార్మికుడు అనారోగ్యంతో ఉన్నాడని కారుణ్యం కింద మెడికల్ బోర్డును ఆశ్రయిస్తే అక్కడ కూడా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 22,23 తేదీల్లో కొత్తగూడెం సింగరేణి ప్రధాన వైద్యశాలలో మెడికల్ బోర ఉడ నిర్వహించారని, మెడికల్ బోర్డుకు ఆరోగ్యం సహకరించడం లేదని రామగుండం ఒకటో డివిజన్ కార్మికుడు టెక్నీషియన్ (ఫిట్టర్) బొల్లంపల్లి రాజును మెడికల్ బోర్డు కారుణ్య నియామకం కింద మెడికల్ హాజరై పరీక్షలు నిర్వహించి భూగర్భ గనిలో పనిచేయలేవని, అండర్ గ్రౌండ్ అన్‌ఫిట్ చేసి ఉపరితల గనిలో జనరల్ మజ్దూర్‌గా డిప్రమోట్ చేశారని తెలిపారు. కేవలం సింగరేణిలో గుర్తింపు సంఘం చాతకాని తనం వలన ఇలా అనేక మంది టెక్నీషియన్లు బలైపోతున్నారన్నారు. యాజమాన్యం టెక్నీషియన్లు జనరల్ మజ్దూర్లుగా కాకుండా వారికి ఉపరితలగనిలో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. టెక్నీషియన్ల పక్షాన ఏఐటీయూసీ భవిష్యత్ కార్యచరణ రూపొందించి ఆందోళనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. యాజమాన్యం చర్యలకు వ్యతిరేకంగా పోరాటాలకు కార్మికులు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.




## ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన



టేకులపల్లి, ప్రభాతవార్త: మండలంలోని రాంపురం(పాతతండా) గ్రామపంచాయతీలో కోటి రూపాయల వ్యయంతో రామాలయ పునర్నిర్మాణం ఆలయానికి ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ శుక్రవారం భూమి పూజా చేశారు. ఆనంతరం ఎమ్మెల్యేను గ్రామస్తులు, దేవాలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు నునావత్ బిక్కులాల్, ప్రధాన కార్యదర్శి బర్మావత్ శివకృష్ణ, గౌరవ అద్యక్షులు బర్మావత్ లాలు, ఉపాధ్యాక్షులు భూక్య హిరాలాల్, మంజులాల్, టేకులపల్లి బీఆర్‌ఎస్ పార్టీ అద్యక్షులు వరప్రసాద్, రాంపూరం సర్పంచ్ భూక్య ఇందిర రమేష్, ఎంపీటీసీ బానోత్ సరోజని, బాలకృష్ణ, చీమల సత్యనారాయణ, లక్కినేని శ్యామ్, మాలోత్ పూల్‌సింగ్, భూక్య రాజా, కొండ బత్తుల శ్యాం, నర్సింగ్ సుదీఫ్, కోరం శ్రీకాంత్, జా, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**సీతరాములు ఆశీస్సులు అందరికి ఉండాలి**

రాంపురం పంచాయతీ పాతతండా రామయల పునర్నిమాణంలో భాగంగా భూమి పూజలో పిఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్‌రావు పాల్గొని పూజ కార్యక్రమం నిర్వహించారు. సీతారాముల ఆశీస్సులు ప్రజల మీద ఉండాలన్నారు. కార్యక్రమంలో లక్కినేని శ్యాం, ఎంపీటీసీ సరోజిని, ఇంద్ర, భూక్య రమేష్, గుగులోత్ సక్రు, మోతిలాల్ , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణాకి శంకుస్థాపన



టేకులపల్లి,ప్రభాతవార్త: రోళ్లపాడు పంచాయతీలో అంతర్గత రహదారికి ఎమ్మెల్యే హరిప్రియ హరిసంగ్‌నాయక్‌లు శుక్రవారం శంకుస్థాపన చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధరావత్ లలిత, బిఆర్‌ఎస్ అద్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, నాయకులు బానోత్ రామనాయక్, బానోత్ కిషన్ నాయక్, చీమల సత్యనారాయణ, రైతుసమితి లక్కినేని శ్యామ్, సర్పంచ్ మాలోత్ సురేందర్‌నాయక్, బానోత్ రవినాయక్, ఉండేటి బసవయ్య, గుగులోత్ కృష్ణ, కొండ బత్తుల శ్యాం, గుగులోత్ భద్రు, కుమ్మరి చౌదరి, సుధాకర్, నర్సింగ్ సుదీప్, కోరంశ్రీకాంత్ పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 9 మేకలు మృతి

ఇల్లెందు, ప్రభాతవార్త :



కుక్కల దాడిలో 9 మేకలు మృతి చెందిన సంఘటన ఇల్లెందు పట్టణంలో చోటు చేసుకుంది. ఇల్లెందు పట్టణం 15వ నెంబర్ బస్తీ డిబ్లాక్ వద్ద నివాసం ఉంటున్న శంకర్‌పాసి ఇంట్లో ఉన్న మేకల్ని కుక్కలు దాడి చేసి కరిచాయి. కుక్కల దాడిలో 9 మేకలు మృతి చెందడంతో శంకర్‌పాసి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ వారు కుక్కల సంచారాన్ని నివారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# జాతీయ స్థాయి గుర్తింపు వచ్చేలా 'సత్తుపల్లిలో లైబ్రరీ' ఏర్పాటు

## -అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దుదాం

## -గ్రంథాలయ శంకుస్థాపనలో ఎంపి పార్థసారథిరెడ్డి





**సత్తుపల్లి, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :**

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణ నడి ఒడ్డున అధునాతన సౌకర్యంతో మరియు టెక్నాలజీతో జాతీయ స్థాయిలో ఓ మోడ్రన్ స్థాయి గ్రంథాలయంగా నిర్మించేందుకు శుక్రవారం రాజ్య సభ్యులు బండి పార్థసారథిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు భూమి పూజ చేశారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ ప్రధాన రహదారి పక్కన నిర్మించే ఈ గ్రంథాలయం అన్ని వర్గాలకు చెందినటువంటి యువతీ, యువకులకు మరియు విద్యార్థిని, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా లైబ్రరీని నిర్మించ తలపెట్టినట్లు ఆయన అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్నటువంటి లైబ్రరీని చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు కూడా ఇక్కడి వచ్చి చదువుకోవడానికి అవకాశం లేకపోయినా డిజిటల్ స్థాయిలో వారికి ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. ఈ గ్రంథాలయానికి తన సొంత నిధులతో నిర్మిస్తున్నటువంటి గ్రంథాలయం మంచి డిజైన్‌తో అధునాతన టెక్నాలజీతో నిర్మాణం చేసే విధంగా జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ చర్యలు తీసుకోవాలని, తద్వారా భవిష్యత్ తరాల వారికి కూడా ఈ గ్రంథాలయం ఉపయోగ పడే విధంగా నిర్మించతలపెట్టినట్లు ఆయన అన్నారు. ఈ గ్రంథాలయంలో ఉన్నటువంటి పుస్తకాలు యువతీ, యువకులకు విజ్ఞానాన్ని పెంపొందించ డంతో పాటు వారి భవిష్యత్‌కు ఈ గ్రంథాలయాలు వేధిక కావాలని ఈ సందర్భంగా ఎంపి బండి పార్థసారథిరెడ్డి అన్నారు. ప్రధాన రహదారి పక్కనే దాదాపు రూ. 10 కోట్ల విలువైన రెవెన్యూ స్థలాన్ని గ్రంథాలయ నిర్మాణానికి స్థలం కేటాయించిన కలెక్టర్ విపి. గౌతమ్‌ను ఎంపి పార్థసారథిరెడ్డి అభినందించారు.

మనకు భగవంతుడు మానవ జన్మను ఇచ్చారని ఈ జన్మని సార్థకత చేసుకోవాలంటే

ఎదుటి వారికి ఉపకారం చేసి జన్మను సార్థకత చేసుకోవాలని తాను దేశంలో ఉన్న ధనికులలో 3వ వ్యక్తిగా పత్రికలలో కూడారావడం జరిగిందని, ఈ సంపద మంచి కార్యక్రమాలు చేయడం వల్ల వచ్చినటువంటి సంపద అని ఆయన అన్నారు. తాను ఈ గ్రంథాలయానికి రూ. కోట్లు వెచ్చించి నిర్మిస్తున్నటువంటి గ్రంథాలయానికి తన సంస్థలో ఉన్న 50వేల మంది పరోక్షంగా మరో 1లక్ష మంది అనుమతితో 10 మందికి ఉపయోగపడే విధంగా మంచి కార్యక్రమాలు చేస్తున్నానని అన్నారు. తాను 100దేశాల అధ్యక్షులతో మాట్లాడానని మన ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి భిన్నంగా ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన సేవా కార్యక్రమాలు గుర్తించి ఇచ్చిన ఈ ఎంపి పధవికి వన్నె తెచ్చే విధంగా ప్రతి ఏటా తాను చేసే పనులు సీఎం కేసీఆర్‌కు శ్వేతపత్రం ద్వారా అందజేస్తానని ఆయన అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల విద్యపై దృష్టి కేంద్రీకరించాలని, తద్వారా వారు ప్రయోజకులై గ్రామానికి, దేశానికి,ఉపయోగ పడే విధంగా వారు తయారవుతారని ఈ సందర్భంగా పార్థసారథిరెడ్డి సూచించారు. గ్రంథాలయం నిర్మాణానికి కావాల్సినటువంటి నిధులు మరియు సత్తుపల్లిలోని జూనియర్ కళాశాలలో అధనపు గదుల నిర్మాణానికి నిధులు కావాలని అడిగిన వెంటనే ముందుకు వచ్చిన మనసున్న మహారాజు పార్థ సారథిరెడ్డి అని ఎమ్మెల్యే సండ్ర ఆయనను కొనియాడారు. అలాగే నియోజకవర్గంలోని సొంత గ్రామమైన కందుకూరు సొంత స్థలం ఇచ్చి రూ. 3కోట్లకు పైగా ఖర్చు చేసి జూనియర్ కళాశాల నిర్మిస్తున్నారని, అదే విధంగా కల్లూరులో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి రూ. 1 కోటి ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, ఈ నియోజకవర్గానికి బండి పార్థసారథి ని సీఎం కేసీఆర్ ఓ గొప్ప వరంలా ఇచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు.

ఎంపి పార్థసారథిరెడ్డి ఎక్కువ చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి సత్తుపల్లిలో గ్రంథాలయం మరియు జూనియర్ కళాశాలలో అధనపు గదుల నిర్మాణం, అలాగే కందుకూరులోని జూనియర్ కళాశాల నిర్మాణానికి తన సొంత నిధులు ఖర్చు చేయడానికి ముందుకు వచ్చినటువంటి ఎంపి బండి పార్థసారథిరెడ్డిని కలెక్టర్ గౌతమ్

అభినందించారు. విద్య పై బండి పార్థసారథిరెడ్డికి ఉన్న మమకారాన్ని

ఈ పనులు చేసి నిరూపించుకుంటున్నారని ఆన్నారు. ఈ కార్యక్రమంలో

జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, వైస్ చైర్ పర్సన్ తోట సులారాణి గణేష్, కమిషనర్ కోడూరి సుజాత, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, దేవరపల్లి ప్రవీణ్ కుమార్, షేక్. చాంద్‌పాషా, అద్దంకి అనీల్, రఘు, వీరపనేని రాధిక బాబి, కంటె నాగలక్ష్మి, నాగుల మీర, తదితర కౌన్సిలర్‌లు బిఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకర్‌రావు,రమేష్‌రెడ్డి, బాలాజి రెడ్డి, బొడ్డు శివ,మాధురి మధు, ఎస్ఎస్‌పాలెం సర్పంచ్, ఉప సర్పంచ్, తుమ్మూరు దామోదర్‌రెడ్డి,, కాలినేని వెంకటేశ్వరరావు, సొసైటి అధ్యక్షులు చల్లగుళ్ల కృష్ణయ్య,ఆర్డివో సూర్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసరావు, సీఐ కరణాకర్, సాయి స్ఫూర్తి కళాశాల సెక్రటరీ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు లింగారెడ్డి,శ్రీనివాసరెడ్డి,ప్రవీణ్‌రెడ్డి, కె. మధుసుధనరావు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# నేడు మన ఊరు మన బడి
# అభివృద్ధి పనులు ప్రారంభం

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి కాబడ్డాయి. కాగా నేడు (శనివారం)జరిగే ఈ ప్రారంభ వేడుకకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, జిల్లా విద్యాశాఖ అదికారి సోమశేఖరశర్మ తదితరులు హాజరు కానున్నారని విద్యాశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

# సామూహిక కుంకుమార్చనలు

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నాయి.

# పీహెచ్‌సీలో రోగులకు సౌకర్యాలు కల్పించాలి

**ములుగు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**

ములుగు పట్టణం రోడ్లు ఏర్పాటుకు ఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ. 2 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో ములుగు పట్టణంలో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తామని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు ఎంపీపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మాజీ ఎంపీపీ నల్లెల కుమార స్వామి మృతికి సభ 2 నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. నీటిపారుద శాఖ అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్ వారికి వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామానికి నీటి సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తూరు ఎంపీటీసీ మసిపెద్ది పుష్పలత సత్యనారాయణ, కాశిందేవిపేట ఎంపీటీసీ స్వామి రావు, కొడిశెలకుంట ఎంపీటీసీ జాటోతు లాలు, ములుగు ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, రాయినిగూడెం ఎంపీటీసీ ఈక సరస్వతి, పత్తిపల్లి ఎంపీటీసీ నూనావత్ మహేష్ నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు యూనుస్, సర్పంచులు, ఎంపీడీఓ ఇక్బాల్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. పోరిక రవీందర్, ఏపీఓ రాజు తదితరులు హాజరైనారు.




# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని చలమప్పగూడెంలో బండారు సత్యనారాయణ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. పట్వారిగూడెంలో గుండే వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. దమ్మపేటలో ఛాయా ఫొటో స్టూడియో ఇంటిలో జరిగిన రిసెప్షన్ వేడుకలో పాల్గొని అక్షింతలు వేసి దంపతులను ఆశీర్వదించారు. అదే విధంగా జాతీయ పెన్షనర్స్‌డే వేడుకలలో పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. మెచ్చాను పెన్షనర్‌లు శాలువాలతో ఘనంగా సత్కరించారు. నాయకులు పోతినేని వెంకటరావు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకొని ఆయన నివాసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మోటర్ సత్యనారాయణ కుమారుడి వివాహ వేడుకలో మెచ్చా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, యార్లగడ్డ బాబు, అత్యం శేఖర్, చిట్టిబాబు, అబ్దుల్‌జిన్నా, ముక్తేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి ప్రయాణం సురక్షితం



**దమ్మపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

ఆర్‌టిసి ప్రయాణం ఎంతో సురక్షితం అని ప్రజలు ఆర్‌టిసిని ఆదరించాలని సత్తుపల్లి డిపో ఎడిసి కెవి రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో శుక్రవారం ప్రజల వద్దకు ఆర్‌టిసి కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌టిసి ప్రజలకు అనేక రకాలుగా రాయతీలు ఇస్తుందని విద్యార్థులకు బస్ పాస్‌లు, 50శాతం రాయతీతో దివ్యాంగులకు పాస్‌లు, డయాలసిస్ పేషెంట్‌లకు ఉచిత బస్‌పాస్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా సురక్షిత ప్రయాణం కొరకు ఆర్‌టిసిలో ప్రయాణం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తిన తిరుపతిరావు, ఉప సర్పంచ్ చైతన్య, వార్డు సభ్యులు చీమల రామారావు, బసవ శ్రీనివాసరావు, అమీరుద్దీన్, మదార్, కిన్నెర పాల్గొన్నారు.

# డీజిల్ లారీ బోల్తా

**దమ్మపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ముష్టిబండ గ్రామ సమీపంలో శుక్రవారం డీజిల్ ట్యాంకర్ ప్రమాదశాత్తు బోల్తా పడింది. ఖమ్మం వైపు నుండి వెళ్తున్న ట్యాంకర్ అదుపుతప్పి సమీప పొలంలో బోల్తా పడింది. డీజల్ బయటకు పోవడంతో సమాచారం అందుకున్న స్థానికులు డీజిల్ కోసం ఎగబడ్డారు. డ్రమ్ములతో, బక్కెట్‌లతో, వాటర్ బాటిల్స్‌లో డీజిల్‌ను పట్టుకున్నారు. దీంతో ఆ ప్రాంతో కొంతసేపు ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికులను చెదరగొట్టారు. కాగా ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్పగాయాలు అయ్యాయి.

# ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

## -ఎస్ఐ సహకారంతో విద్యార్డులకు స్టడీ మెటీరియల్ అందజేత



**కారేపల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 24**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉత్తమ పలితాలు సాధించాలని కారేపల్లి ఎస్ఐ పి రామారావు అన్నారు. సింగరేణి మండలం స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చీమలపాడు జడ్పిహెచ్ఎస్, కెజిబివిలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు శుక్రవారం స్టడీ మెటీరియల్‌ను అందజేసారు. కస్తూరి పౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో 150 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో ప్రధమ శ్రేణీలో విజయం సాధించేందుకు స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేటి పోటీ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలంటే చదువుపై దృష్టి సారించాల న్నారు. పరీక్షలు ముగిసేంతవరకైనా సెల్‌ఫోన్‌లు పక్కన పెట్టి కఠినమైన సబ్జెక్టులను తరచుగా పఠనం చేయాలని కోరారు. నేడు విద్యాసంస్థల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు సమకూరుస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవడంతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడీలలో కూడా పాల్గొనాలని సూచించారు ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధా య యులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో అక్షరాభ్యాసాలు



**వైరా, ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**

మూడు నుంచి ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో తప్పనిసరిగా అక్షరాభ్యాసం చేయించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్ బీజాన్‌బీ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని గన్నవరం అంగన్‌వాడీ 2,3 కేంద్రాల్లో టీచర్స్ అనిత, నరసమ్మల ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందించే బాలమృతం ప్యాకెట్లలో ఉండే పోషక విలువలు గురించి తల్లులకు వివరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి విజయలక్ష్మి చేతుల మీదుగా ఐదు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యరమల సౌజన్య, కార్యదర్శి నాగశ్రీ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

సోమవరం అంగన్‌వాడీలో...

స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం అంగన్‌వాడీ 1 కేంద్రంలో టీచర్ మైబూబ్‌బీ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలమృతం ప్యాకెట్లలో ఉండే పోషక విలువలు గురించి తల్లులకు వివరించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.మాలతి చేతుల మీదుగా ఐదు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**



వరల్డ్ టి.బి డే సందర్భంగా శుక్రవారం యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి ప్రియాంకఆద్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు, టి.బి అంతం మన పంతమని, వారానికి మించి దగ్గు ఉన్నవారుస్థానిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి తెమడ పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు.వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండామందులు వాడితే టి.బి ని పూర్తిగా నివారించ వచ్చని, టి.బి వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలనుకూడా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఇ ఓ కృష్ణయ్య, పూలమ్మ. శారారాణి, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాక్ ద్వారా ఇచ్చే శిక్షణను నిరుద్యోగులు వినియోగించుకోవాలి



**హుజూర్‌నగర్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపుర ం గ్రామంలో న్యాక్ ద్వారా శిక్షణ పొందిన కార్మికులకు యూనిఫామ్స్ అందించే కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హుజూర్‌నగర్ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ రమ్య నాగరాజుతో కలిసి శిక్షణ పొందిన వారికి యూనిఫామ్స్, హ్యాండ్‌బ్యాగ్, హెల్మెట్, ఇతర స్టేషనరీని అందించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత ్వం కార్మికశాఖవారి సహకారంతో భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి, నేషనల్ అకాడమీ వారి కన్స్‌ట్రక్షన్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కార్మిక సంక్షేమ మండలిలో పేర్లు నమోదై లేబర్ కార్డు ఉండి 18 సంవత్సరాలు నిండి 45 సంవత్సరాలలోపు ఉ న్న వారికి తాపీపని, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, పెయింటర్లకు 15 రోజుల పాటు ఉచిత నైపుణ్య శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలంలో మధ్యాహ్న భోజనంతోపాటు 15రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి తెలంగాణ ప్రభుత్వం రూ.4,500లు స్టైఫండ్, సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ముఖ్యమంత్రికెసిఆర్, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ (ఎన్ఏఏసి) సెంటర్‌ను హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయించి నియోజకవర ్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాలలో ఇస్తున్నటువంటి శిక్షణ నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షణ రిసోర్స్ పర్సన్ సుదర్శన్, శ్రీనివాస్, వార్డు సభ్యులు శాఖమూరి పాపారావు, జింకల వెంకటేశ్వర్లు, పిఎస్ఎస్ డైరెక్టర్ సాముల నర్సి రెడ్డి, కట్ట శ్రీనివాస్, జింకల శ్రీనివాస్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## బాగ్యనగర్ తండాలో ముగిసిన కంటి వెలుగు శిబిరం



**కారేపల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 24**

సింగరేణి మండలం బాగ్యనగర్ తండా పంచాయతీలో శుక్రవారం కంటి వెలుగు శిబిరంకు విశేష స్పందన లభించింది. 2200 మందికిగాను 2000మందికి పైగా కంటి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు సిహెచ్ఓ భద్రయ్య తెలిపారు. మిగిలినవారికి కూడా పక్కనే ఏర్పాటుచేస్తున్న వైద్యశిబిరంకు వచ్చి వైద్యపరీక్షలు చేయించుకోవచ్చన్నారు. కొంతమందికి కంటి శస్త్ర చికిత్స కోసం జిల్లాకు రిఫర్ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రంజిత్, ఆప్తామలజిస్ట్ రవీందర్, డిఇఓ ఉదయ్‌కుమార్, ఎఎన్ఎం సుశీల, నరసమ్మ, అంగన్వాడీ టీచర్ సరిత, సుజాత, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలో సమస్యలు పరిష్కరించాలని మైన్స్ అధికారికి వినతి



**కారేపల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 24**

సింగరేణి మండలం మాదారం పంచాయతీకి అంబులెన్స్, వైకుంఠరథం ఏర్పాటుచేయాలని కోరుతూ శుక్రవారం ఎంపివో రాజారావు, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్ ఆధ్వర్యంలో మైన్స్ అధికారులను కలసి వినతిపత్రం అందజేసారు. జిల్లా కేంద్రానికి 45 కిమీ దూరంలో పంచాయతీ ఉండటంతో అత్యవసర వైద్యసేవలు అంబులెన్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని డోలమైట్ యాజమాన్యం సిఎస్ఆర్ నిధుల ద్వారా వాటిని అందజేయాలని సర్పంచ్ కోరారు. దీనికి స్పందించిన డోలమైట్ యాజమాన్యం రాబోయే ఆర్థిక సంవత్సరలో వాటి ఏర్పాటుకు సానుకూలతను వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డోలమైట్ మైన్ ఆవిర్భావం తరువాత పంచాయతీకి 750 మీటర్ల సిసిరోడ్డు, గోవిందు తండా పాఠశాలకు రూ. 10లక్షలతో ప్రహరీగోడ, మాదారం, గోవిందు తండాలలో మినరల్ వాటర్‌పా ంట్లు నిదులు ఏర్పాటుచేయడం పట్ల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మైన్స్ పర్సనల్ మేనేజర్ చిట్టిరాజు, సివిల్ అధికారి నారాయణ, పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్, కిలారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభ్యాసన దీపికలు, ఎగ్జామ్ కిట్స్ పంపిణి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేద బడుగు, బలహీణ వర్గాల విద్యార్థులు, ప్రజలు విద్య వైద్యానికి దూరం కాకుండా కార్పొరేట్ స్థాయి సేవలను అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ మర్కాజి, ప్రాక్టిసింగ్ పాఠశాలలో అభ్యాసన దీపికలు, ఎగ్జామ్ కిట్స్ పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానానికై అభ్యాసన దీపికలు అందిస్తున్నామని తెలుపుతూ ఈ రోజు విద్యార్థులందరికీ పరీక్షలు రాయడానికి అవసరవ య్యే పరికరాలను అందించిన సంతోష్‌కి అభినందనలు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలుపుతూ ఈ రోజు పిల్లలతో కలిసి భోజనం చేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.

# రాధయ్య వర్ధంతి వేడుకలకు హాజరైన మాజీ మంత్రి తుమ్మల



*కల్లూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో శుక్రవారం రాధయ్య కాంశ్య విగ్రహ ఆవిష్కరణ వేడుకల్లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. తుమ్మల మాట్లాడుతూ రాధయ్య లేని చోటు చాలా బాధాకరం అని అన్నారు. గతంలో ఉన్న రాజకీయాలకు ఇప్పుడున్న రాజకీయాలకు చాలా వ్యత్యాసం ఉందని అన్నారు. స్వర్గీయ నందమూరి సేవలు స్థిర స్థాయిలో నిలిచిపోతాయని అన్నారు. కుళ్ళు రాజకీయాలు, హత్యా రాజకీయాలు ఎప్పటికీ ముందుకు పోవని, కేవలం 40 సంవత్సరాల నా రాజకీయంలో ఎప్పుడూ నేను ఖమ్మం జిల్లా బాగుండాలని చూశానే తప్ప వేరే విధంగా నేను చూడలేదని అన్నారు. రహదారుల విషయంలో కృష్ణ జలాలు, చెక్ డ్యామ్‌లు ఎన్నో చేశానని అన్నారు. రాధయ్య ముక్కు సూటి మనిషిని అన్నారు. రాధయ్య నాకు దూరం కావడం చాలా బాధాకరం అని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ఆదర్శ నియోజకవర్గంలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కనగాల సాంబశివరావు, అత్తునూరి రంగారెడ్డి, జాబిశెట్టి శ్రీనివాసరావు, దిరిశాల నరసింహారావు, జక్కంపూడి కృష్ణమూర్తి, లక్కినేని కృష్ణ, యాకోబు, పుల్లయ్య చౌదరి, పసుమర్తి మోహన్‌రావు, కాకర్ల కృష్ణమోహన్, పోట్రు సత్యంలతో పలు రాజకీయ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న జట్పీటీసీ ప్రమీల

*తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



ఖమ్మం జట్పీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. జట్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల జట్పీటీసీలతో పాటు తల్లాడ మండల జట్పీటీసీ దిరిశాల ప్రమీల హాజరయ్యారు. ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌ను గుర్తించి ఇలా విగ్రహాలను ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు.

# సత్తుపల్లిలో ఎంపి బండి, ఎమ్మెల్యే సండ్ర విస్తృత పర్యటన

***-రూ.3 కోట్ల 20 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు -ఎంపి, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికిన ప్రజలు***

*సత్తుపల్లి, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :*





మున్సిపాలిటీ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త, హెటిరో డ్రగ్ అధినేత టిటిడి కమిటీ సభ్యులు, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, రాజ్య సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో శుక్రవారం 6 వార్డులలో విస్తృతంగా పర్యటించారు. రాజ్య సభ్యులుగా పథవీ బాధ్యత చేపట్టిన తరువాత పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు వచ్చిన డా. బండి పార్థ సారథి రెడ్డి మరియు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలకు పట్టణంలోని 1,2,10,12,13,14 వార్డులకు చెందిన ప్రజలు, మహిళలు, పార్టీ అభిమానులు మేళ తాళాలతో వారికి అపూర్వ స్వాగతం పలికారు. సత్తుపల్లి మున్సిపాలిటీకి ఐటి మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ రూ. 30 కోట్లు మరియు ఇటీవల ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 30 కోట్లు మంజూరు చేశారు. డిఎంఫ్‌టి, టియుఎఫ్‌ఐడిసి,ఎమ్మెల్యే నిధులతో చేపట్టబోయే పనులకు శుక్రవారం రూ. 3 కోట్ల 20 లక్షల విలువైన పనులకు డ్రైన్స్, సిసి రోడ్లు, బీటి రోడ్లు, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు మరియు వివేకానంద యువ శిక్షణా కేంద్రానికి భూమి పూజ చేశారు. ముందుగా 14వ వార్డు గాంధీనగర్‌లో రూ.30 లక్షలతో సీసీ మరియు డ్రైన్స్, రూ.40 లక్షలతో కమ్యూనిటీ హాల్‌కు, 12వ వార్డు ద్వారకాపూరి కాలనీలో రూ.45 లక్షలతో సీసి మరియు డ్రైన్స్, ప్రధాన రహదారి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు రూ. 8 లక్షలతో బీటి రోడ్డుకు, 13వ వార్డు జవహర్‌నగర్‌లో రూ. 50 లక్షలతో సిసి మరియు డ్రైన్స్, 1వ వార్డు గుడిపాడు రోడ్డులో రూ. 40లక్షలతో సిసి మరియు డ్రైన్స్, పట్టణ శివారు జేవీఆర్ పార్క్‌కు ఎదురుగా రూ. 30 లక్షల అంచనా వ్యయంతో వివేకానంద యువశిక్షణా కేంద్రానికి,మరియు సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రెవెన్యూ కార్యాలయం భవనం స్థలంలో నూతనంగా ఎ ంపి బండి పార్థ సారథిరెడ్డి సొంత నిధులతో నిర్మించనున్న గ్రంథాలయానికి రాజ్య సభ సభ్యులు బండి పార్ద సారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్‌లు భూమి పూజ చేయడం జరిగింది. పట్టణంలోని ఆయా వార్డులలో సంక్షేమ పథకాల కార్యక్రమాలకు విచ్చేసినటువంటి ఎంపి, ఎమ్మెల్యేలకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, వైస్ చైర్ పర్సన్ తోట సులారాణి గణేష్, కమిషనర్ కోడూరి సుజాత, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, బిఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, దేవరపల్లి ప్రవీణ్ కుమార్, షేక్. చాంద్‌పాషా, అద్దంకి అనీల్, రఘు, వీరపనేని రాధిక బాబి, కంటె నాగలక్ష్మీ, నాగుల మీర, బిఆర్‌ఎస్ నాయకులు దొడ్డా శంకర్‌రావు,రమేష్‌రెడ్డి, బాలాజి రెడ్డి, బొడ్డు శివ,మాధురి మధు, ఎస్‌ఎస్‌పాలెం సర్పంచ్, ఉప సర్పంచ్, తుమ్మూరు దామోదర్‌రెడ్డి,, కాలినేని వెంకటేశ్వరరావు, సొసైటి అధ్యక్షులు చల్లగుళ్ల కృష్ణయ్య,ఆర్డివో సూర్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసరావు, సీఐ కరణాకర్, సాయి స్ఫూర్తి కళాశాల సెక్రటరీ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి,ప్రవీణ్‌రెడ్డి, కె. మధుసుధనరావు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## రూ.లక్ష రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

రూ.లక్ష రుణమాఫీ చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ రైతుసంఘం ఆధ్వర్యంలో శు క్రవారం నేరేడుచర్ల తహసిల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలు చిత్తశుద్ధితో అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం వెనకపట్టు పట్టిందని ఆరోపించారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందని రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా రూ.90వేలలోపు మాఫీ చేస్తాం అనటం విడ్డూరమే అని విమర్శించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరరాక బ్యాంకు నుండి తెచ్చినరుణాలు కట్టలేక ఇబ్బంది పడుతున్న రైతుల బాధలను గుర్తించి ఇప్పటికైనా రుణమాఫీ చేసి ఆదుకోవాలన్నారు. ఇల్లు లేనివారికి ఇళ్ల స్థలాలు ఉంటే రూ.3 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకులు రేఖ ఉపేందర్, అనంతు ఆంజనేయులు, ఎం.దేవయ్య, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## మినీ స్టేడియం పనులు త్వరగా పూర్తి చేయాలి



*కల్లూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

మినీ స్టేడియం పనులు త్వరగా పూర్తి చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రూ. 3.40 కోట్లతో నిర్మిస్తున్న మినీ స్టేడియం పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మార్చి మొదటి వారంలో క్రీడల శాఖ మంత్రిచే ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఈలోపుగా పూర్తిచేయాలని ఆదేశించారు.

## గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన ఎంపిపి



*కల్లూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చెన్నూరు నారాయణపురం రోడ్డు వద్ద గాయపడిన వ్యక్తిని శుక్రవారం కల్లూరు ఎంపిపి బీరవల్లి రఘు పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు.

## మోడి పాలనలో చట్టబద్ధమైన అవినీతి నడుస్తుంది




*పెనుబల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

ప్రధాని నరేంద్ర మోడి పాలనలో చట్టబద్ధమైన అవినీతి నడుస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియూ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలమాల సూర్యనారాయణ భవనంలో మండల సదస్సు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి 8 ఏళ్ళ పాలనలతో అత్యంత అవినీతి, అతిపెద్ద ఆర్థిక నేరాలు వెలుగు చూశాయని అన్నారు. ప్రధాని నీతిమంతుడైతే ఆదాని కుంభకోణంకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్‌లు మాట్లాడుతూ కార్పోరేటర్లకు దోచిపెడుతున్న బిజేపి ప్రభుత్వం పేదల జీవనోపాధిని దెబ్బతీసే అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చలమాల విఠల్‌రావు, రైతు సంఘం ఉపాధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వరరావు, సీఐటియు మండల కన్వీనర్ చీపు వెంకటేశ్వరావు, బెజవాడ సాయిశేషు, కండ సత్యం, మామిళ్ళ సోమయ్య, బాజి, గుడిమెట్ల బాబు, వర్దిబోయిన రాంబాబు, గంధం హరి, కర్రి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమించాలి :పొన్నం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*

కేంద్ర బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన నందు తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక, కర్షక మండల స్థాయి సదస్సు నాయకుడు కేవి రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర బిజేపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ దేశాన్ని దివాళా తీయిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజల మూఢత్వాన్ని బిజేపి అడ్డుపెట్టుకుని కుల,మత రాజకీయాలు



చేస్తోందని ఆయన విమర్శించారు. ఏప్రిల్ 5వ తేదీన చేపట్టిన చలో డిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజేపి అసమర్ధ ప్రభుత్వ విధానాల వలన పేద ప్రజల బతుకులు బానిసలుగా మారుతోన్నాయని ఆయన ఆరోపించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర బిజేపి ప్రభుత్వం స్వామినాథన్ కమిటీ సిపారస్‌లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సదస్సులో రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఇంటూరి శేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష్య,కార్యదర్శులు కేవి రామిరెడ్డి, దుగ్గి వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, సిరికొండ ఉమామహేశ్వరీ, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, డేగల వెంకటేశ్వరరావు, చింతలపాటి భాస్కర్, దండా సూర్యనారాయణ, సిరికొండ నాగేశ్వరరావు, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం త్రాగి వాహనం నడిపితే కఠిన చర్యలు

## -వాహనదారుల వెంట వాహనపత్రాలు ఉండాలి -ఎస్సై నాగుల్‌మీరాఖాన్

*పినపాక, ప్రభాతవార్త :*

రోడ్లపై ప్రయాణించేటప్పుడు వాహనాలకు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని లేనట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని స్థానిక ఏడూళ్ళ బయ్యారం ఎస్సై నాగుల్‌మీరాఖాన్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని ఈ. బయ్యారం క్రాస్‌రోడ్డులో వాహన తనిఖీలను చేపట్టారు. హెల్మేట్ లేకుండా ప్రయాణించే వాహనదారులపై కేసులు నమోదు చేసి జరిమానా విధించారు. అనంతరం వాహనదారులతో



మాట్లాడుతూ .. వాహనాలపై ప్రయాణాలు చేసేటప్పుడు వాహనానికి సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యుషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఖచ్చితంగా వెంట కలిగి ఉండాలని సూచించారు. పరిమితిని మంచి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించవద్దని తెలియజేశారు. కూలీలను తీసుకువెళ్ళే ట్రాక్టర్‌లు, బొలేరోలు, టాటా ఏసీలలో సైతం పరిమితికి మంచి కూలీలకు ఎక్కించవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ దిలీప్, పోలీసు సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చివరి రోజు రక్షణ సువార్త స్వస్థత మహాసభ

**మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :*

ఖమ్మం నగరం 15వ డివిజన్ ఆల్లిపురం రోడ్ నందు ఇండిపెండెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ పాస్టర్ వేముల సత్యం అధ్వర్యంలో జరుగుతున్న రక్షణ సువార్త స్వస్థత మహాసభలు చివరి రోజు ముఖ్య అతిథిగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. మనందరం ఇక్కడ కూడి క్రీస్తు యేసును మహిమపరచుట మనకు ఎంతో అదృష్టం అని అన్నారు. ఆ క్రిస్తు యేసు దీవెనలు మనందరిపై మెండుగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. మతాలు ఏదైనా పరమత సహనం మన విధానమని,వాటిని గౌరవిస్తూ మనం ముందుకు సాగాల్సిన బాధ్యత మనపై ఉందని, భారత దేశ లౌకిక విధానాలే ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయి అన్నారు. కుల మతాలకు ఆతీతంగా ప్రజలకు ఎలాంటి వివక్ష





లేకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. సకల మతాలను సమ దృష్టితో చూస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే అన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు రావూరి కరుణ, వలరాజ్, పాస్టర్స్ తదితరులు పాల్గోన్నారు.

# ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

*తిరుమలగిరి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తొండ, మామిడాల రైతు వేదికలలో వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ రైతులకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. అధికారి స్రవంతి మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు సంవత్సరం పొడుగునా ఆయిల్‌ఫామ్ పంటలు సాగు చేసుకుంటే రాబోయే రోజులలో మంచి పంట దిగుబడి తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆయిల్‌ఫామ్ పంటను వేసుకునే రైతులకు ప్రభుత్వంమొక్కలకు సబ్సిడీ అందజేస్తుందని, పంట దిగుబడి రావడానికి నాలుగు సంవత్సరాల సమయం పడుతుందని ఈ సమయంలో అంతర పంటలు వేసుకోవడానికి ప్రభుత్వం రాయితీ ఇస్తుందని చెప్పారు. ఒక ఎకరంలో 50 ను ండి 57 మొక్కల వరకు వేసుకోవచ్చునన్నారు. ఒక ఎకరానికి 12 నుండి 15 టన్నుల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆసక్తిగల రైతులు నేరు గా వ్యవసాయశాఖ ద్వారా గానీ దరఖాస్తులను చేసుకోవచ్చని సూచించారు. మండలంలో రైతు పట్టాబుక్ నుండిబ్యాంకులలో పంటరుణాలు తీసుకోవలసిన రైతులు వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం ఇస్తే సంబంధిత బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడి పంటరుణాలు ఇప్పిస్తానని తెలిపారు.

# కంటి వెలుగును వినియోగించుకోవాలి

*తిరుమలగిరి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

మొండిచింతతండా గ్రామపంచాయితీ కార్యాలయంనందు రెండవ విడత కంటి వెలుగు కార్య క్రమాన్ని ఎంపిటిసి జమీలాల్ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక ్కరు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించుకొని అవసరం ఉన్నవారు ప్రభుత్వం ఇచ్చే అద్దాలు, మందులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, డాక్టర్ సమతారాణి, స్వరూపకుమారి, సంధ్యారాణి, కిరణ్, సరిత, రజిత, ఝాన్సీరాణి, ఎల్లేష్, కమలాకర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి తుమ్మల



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*

అప్పలనర్సింహాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ కార్యక్రమంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి, బండి జగదీష్, జొన్నలగడ్డ రవి, మండల నాయకులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, వాకదాని నాగేశ్వరరావు, మైసా శంకర్, మంకెన వెంకటేశ్వరరావు, కొమ్మూరి నరేష్, కడియాల శ్రీనివాసరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, యెనికె జానకిరామయ్య, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి బలోపేతం కోసం కృషి చేయండి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*

బిజేపి పార్టీ బలోపేత కోసం కార్యకర్తలు కృషి చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు పిలుపు నిచ్చారు. శుక్రవార ం కొత్తకొత్తూరు గ్రామం నందు బిజేపి కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో మన్నె కృష్ణారావు మాట్లాడుతూ బిజేపి పార్టీ విధానాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజిపి జిల్లా, మండల నాయకులు షేక్.షరీఫుద్దీన్, అనంతు ఉపేందర్‌గౌడ్, మన్నె రాధాకృష్ణ, కోటి హనుమంతరావు, బొడ్డు ఉపేందరరావు, పొనుగోడు ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగన్నగౌడ్

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

ఐఎన్‌టియుసి జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన యరగాని నాగన్నగౌడ్‌ను నియమిస్తూ ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. భారతదేశ రాజధాని న్యూఢిల్లీలో రెండు రోజులపాటు 33వ ఐఎన్‌టియుసి ప్లీనరీ సమా వేశాలు జరిగాయి. అందులో భాగంగా రెండవరోజు ప్లీనరీలో జరిగిన ఎన్నికలలో నాగన్నగౌడ్‌ను రెండవసారి జా తీయ ఐఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఆం ధ్ర రాష్ట్రాలలో ఐఎన్‌టియుసి బలోపేతం కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంద ని, తన శ్రమను గుర్తించిన ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి తనపై నమ్మకంతో రెండవసారిఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం పట ్ల కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. పలువురు ఉమ్మడి నల ్లగొండ జిల్లా ఐఎన్‌టియసి నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐఎన్‌టియుసి బలోపేతం, కార్మికుల సమస్యల పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని గుర్తు చేస్తూ పలువురు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి అనుబంధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు

*తిరుమలగిరి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని మామిడాల గ్రామంలో పల్లె ప్రకృతివనాన్ని జిల్లా అధికారులు హార్టికల్చర్ ఏడి శ్రీధర్‌పరిశీలించారు. పల్లె ప్రకృతివనంలో మొక్కలు ఎండిపోవద్దని, ఎండిపోయినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ ముకుందారెడ్డి,